## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజశేఖర్ రెడ్డి

## రిట్ పిటిషన్ నెంబర్లు.5024 మరియు 8997/2020

**ఉమ్మడి ఉత్తర్వు:-**

రెండు రిట్ పిటిషన్లలో వాదంశాలు ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉండటం మరియు వాది ప్రతివాదులు ఒకటే కావడంతో, రెండిటినీ కలిపి విచారణ చేపట్టి ఈ ఉమ్మడి ఉత్తర్వుల ద్వారా పరిష్కరిస్తూ తీర్పు చేయడమైనది.

2. రెండు రిట్ పిటిషన్ల లోనూ మెస్సర్స్ కార్వే స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ పిటిషనరు మరియు ఉపాధ్యక్షుడు (న్యాయాత్మక) మిస్టర్. సి.హెచ్. విశ్వనాథ్ దానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

3. 2వ ప్రతివాది- డైరెక్టర్ జనరల్ కార్యాలయం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆ శాఖకి ప్రాతినిధ్యం వహించే జాయింట్ డైరెక్టర్, కంపెనీల చట్టం (క్లుప్తంగా 'చట్టం') 2013లోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) కింద అధికారపరిధిని వినియోగించి ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఆర్డర్ నెం.07/341/2015-సి.ఎల్ II (ఎస్.ఇ.ఆర్) తేది.27-02-2020న జారీ చేయబడిన ఆదేశానుసారం పిటిషనరు – కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తునకు ఆదేశించింది.సదరు ఆదేశాన్ననుసరించి విచారణాధికారి చట్టంలోని సెక్షన్ 217 కింద 16-06-2020న సంపూర్ణ సమాచారం ఇవ్వాల్సిందిగా నోటీసు జారీ చేశారు మరియు 19-06-2020 తేది లేఖ ప్రకారం చట్టంలోని సెక్షన్ 217ను కచ్చితంగా అమలు చేయాలని, విఫలం కాకూడదన్న ఉప నిబంధనతోపాటు పిటిషనరుకు సూచించారు.

4. 2వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) కింద తేది 27-02-2020న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పిటిషనరు- కంపెనీ రిట్ పిటిషన్ నెంబరు.5024/2020 చట్టంలోని సెక్షన్ 217 కింద తేదీ.16-06-2020 మరియు 19-06-2020న ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ డబ్ల్యు.పి.నెం. 8997/2020 దాఖలైంది.

5. డబ్ల్యు.పి.నెంబరు.5024/2020లోని తీర్పు ప్రభావం డబ్ల్యు.పి.నెంబరు. 8997/2020 పైన కూడా పడుతుందన్న ఉద్దేశంతో, ముందు మొదటి దానిపైన విచారణ చేపట్టాలని నిర్ణయించారు.

6. రిట్ పిటిషన్ను బలపరుస్తూ దాఖలు చేసిన అఫిడవిట్ లో పిటిషనరు- కంపెనీ ప్రతిపాదించిన వివరాల ప్రకారం అది స్టాక్ బ్రోకింగ్, కామోడిటీస్ ట్రేడింగ్, డిపాజిటరీ, వెల్త్ మేనేజ్ మెంట్ సర్వీసెస్ మరియు ఇతర ఆర్థిక ఉత్పత్తుల పంపిణీలో ప్రమేయం కలిగి ఉంది.

7. పిటిషనరు-కంపెనీ సెక్యూరిటీస్ ఎక్స్ చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) నిబంధనలను ఉల్లంగిస్తున్నట్లుగా ప్రసార మాధ్యమాల రిపోర్టులు రావడంతో, 5వ ప్రతివాది- కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ తన అసిస్టెంట్ డైరెక్టర్, 6వ ప్రతివాది ద్వారా 03-12-2019 తేది లేఖ ఓ సి హెచ్ /కే ఎస్ బి ఎల్ /2019/2410 ద్వారా పిటిషనరు — కంపెనీ పైన సెబీ తీసుకున్న చర్య మరియు ప్రస్తుత దర్యాప్తు స్థితికి సంబంధించి పిటిషనరు — కంపెనీ మరియు తదితర గ్రూపు కంపెనీలకు సంబంధించిన వ్యవహారాల్లో తీసుకున్న చర్యలు మరియు కంపెనీ యొక్క ఇటీవలి ఆర్థిక నివేదిక ప్రతిని ఒక దానిని సమర్పించాల్సిందిగా కోరింది. 6వ ప్రతివాది కోరిన సమాచారానికి సంబంధించి, పిటిషనరు —కంపెనీ 13-12-2019 తేదిన ఒక వివరణాత్మక సమాధానం సమర్పించింది.

8. ఆ తర్వాత, చట్టంలోని సెక్షన్ 206(1) కింద 14-01-2020 తేదిన 6వ ప్రతివాది నోటీసు జారీ చేస్తూ, నోటీసు అందుకున్న ఏడు రోజుల్లోగా మరికొంత సమాచారాన్ని ఇంకా

అందుబాటులోని పత్రాలను సమర్పించాల్సిందిగా పిటిషనరును కోరింది. 6వ ప్రతివాది అడిగిన సమాచారం అధికంగా ఉండడంతో, పిటిషనరు 22-01-2020 తేది నాటి లేఖలో మరో నాలుగు వారాల గడువు కోరింది.అయితే పిటిషనరు చేసిన అభ్యర్ధన పరిగణలోకి తీసుకోకుండా 6వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 206 (3) కింద 24-01-2020న నోటీసు జారీ చేసి, 27-01-2020న కంపెనీ నిర్వహించే ఒరిజినల్ పత్రాలు- రిజిస్టర్లను సమర్పించాలని, అందుకు సంబంధించి కంపెనీ అధికారులు 27-01-2020న భౌతికంగా హాజరై ప్రాథమిక నివేదిక సమర్పిస్తూ అందుబాటులో ఉన్న మరిన్ని పత్రాలు సమర్పించడానికి మరియు వ్యక్తిగత విచారణ నిమిత్తం మరింత సమయం కావాలని కోరారు.

9. ప్రతివాదులు అనుచితంగా ముందడుగు వేస్తున్నందున, చట్టంలోని సెక్షన్ 206(1) కింద 14-01-2020న జారీ చేసిన నోటీసుకు ప్రతి స్పందించడానికి సముచిత సమయం ఇవ్వకుండా ప్రతివాదులు చట్టంలోని సెక్షన్ 206(3) కింద మరో నోటీసును 24-01-2020న జారీ చేశారని అందువల్ల సదరు నోటీసు అనుచితం, చట్ట వ్యతిరేకం అంటూ పిటిషనరు డబ్ల్యు.పి. నంబరు.3143/2020 ను దాఖలు చేశారు.

10. సదరు రిట్ పిటిషనులో విద్యావంతుడైన సహాయ సోలిటర్ జనరల్ కోర్టు ముందు వాదనలను వినిపిస్తూ పిటిషనరు 03-02-2020న సమర్పించిన సమాధానం ప్రతివాదులు పరిగణనలోకి తీసుకుంటారని, మరియు పిటిషనరు అభ్యర్ధనను చెప్పుకోవడానికి అవకాశం కల్పిస్తూ ముందుకు వెళ్తారని, మరియు పైన పేర్కొన్న విద్యావంతుడైన సహాయ సోలిటర్ జనరల్ నివేదన పరిశీలించి 14-02-2020న డబ్ల్యు.పి.నెం.3143/2020ను ఈ కోర్టు పరిష్కరిస్తూ, పిటిషనరు– కంపెనీ దాఖలు చేసిన సమాధానాన్ని పరిగణనలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 206 (1) ప్రకారం పిటిషనరుపైన విచారణ కొనసాగించాల్సిందని, మరియు ఈ విచారణకు సాధ్యమైనంత త్వరగా ఆరు నెలల్లో ముగించాల్సిందిగా ప్రతివాదులను ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

11. పైన పేర్కొన్న ఈ కోర్టు ఆదేశాల ప్రకారం, పిటిషనరు 25-02-2020న ఇచ్చిన లేఖ ఆధారంగా ప్రతివాదులను కలిసి 6వ ప్రతివాది ముందు విచారణకు అవకాశం ఇవ్వాల్సిందిగా పేర్కొన్నారు, అయితే ఎటువంటి ప్రతిస్పందన లేదు.

12. 25-02-2020 తేది లేఖకు ప్రతివాదుల ప్రతిస్పందన లేకపోవడాన్ని సవాలు చేస్తూ పిటిషనరు డబ్ల్యు.పి.నెం.4742/2020 కూడా దాఖలు చేశారు.సదరు రిట్ పిటిషన్ విచారణ జరుగుతుండగా, చట్టంలోని సెక్షన్ 208 కింద 5వ ప్రతివాది-రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీ (ఆర్ ఓసీ) 24-02-2022 తేది నివేదికను పరిగణనలోకి తీసుకుని కంపెనీ వ్యవహారాలపై చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు(సి) కింద 2వ ప్రతివాది-కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయం, న్యూఢిల్లీ దర్యాప్తును ఆదేశిస్తు సవాలు చేయబడిన 27-02-2020 తేది ఉత్తర్వులు జారీ చేసిందని, సదరు రిట్ పిటిషన్ విచారణ జరుగుతుండగా స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.పిటిషనరు – కంపెనీ చైర్మన్ మరియు మేనిజింగ్ డైరెక్టరు, 20-02-2020 తేదీన ఈ మెయిల్ ద్వారా కూడా కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శికి సెబీతో సమస్యల సారాన్ని నివేదిస్తూ వ్యక్తిగత విచారణావకాశం కోరడం జరిగింది. దీనికి ప్రతి స్పందనగా పిటిషనరు 05-03-2020 మధ్యాహ్నం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలుసుకోవచ్చునని 27-02-2020 తేదీన ఈ మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వబడింది. అందువల్ల, సదరు రిట్ పిటిషన్ నిరుపయోగంగా మారింది. దాంతో, 27-02-2010 తేది ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలైంది.

2. ప్రతివాదులు 1,2,4,5 మరియు 6 తరపున కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయబడింది. కౌంటర్ అఫిడవిట్లో పిటిషనరు –కంపెనీ వ్యాపార వ్యవహారాలను ఖండించలేదు. పిటీషనరు 5వ ప్రతివాది– ఆర్ఓసీ లో నమోదైన కంపెనీ అని, రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్గా మరియు డిపాజిటరీ పార్టీసిపెంట్ లా వ్యాపారం నిర్వహిస్తోందని పేర్కొన్నారు.22-11-2019న నేషనల్ స్టాక్ ఎక్స్ చేంజ్ (ఎన్ఎస్ఈ) సెక్యూరిటీస్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి పిటిషనరు కార్యకలాపాల పైన ఎన్ఎస్ఈ నిర్వహించిన తనిఖీ మరియు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్ణయాలను నివేదించింది. అది పిటిషనరు –కంపెనీ పైన క్లయింట్ సెక్యూరిటీల అనధికార తాకట్లు మరియు వాటి నుండి వసూలు చేయబడిన నిధుల బదలాయింపు, సంబంధిత పార్టీలకు, కంపెనీ కొంసాగించే స్టాకు లెండింగ్ స్కీం మరియు దస్త్రాలు మరియు ఈ మెయిల్స్, కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అయిన మిస్టర్ సి. పార్ధసారధి ఇంకా కొందరి ఉద్యోగులు సిస్టంల నుంచి యాంటీ ఫోరెన్సిక్ సాధనాలను ఉపయోగించి దస్త్రాలు మరియు ఈ మెయిల్స్ తొలగింపు వంటి వాటితో సహ అనేక దుర్వినియోగాలు బహిరంగ పరిచింది.

14. సెబీ తన *22-11-2019 నాటి ఏక* పక్ష మధ్య కాలిక ఉత్తర్వు ద్వారా పిటిషనరు కంపెనీకి సంబంధించిన వివిధ ఆదేశాలకు ఈ క్రింది వాటితో సహితంగా జారీ చేసింది :

"బ్రోకింగ్ కార్యకలపాల కోసం కొత్త క్లంట్స్ లను తీసుకోకుండా కార్వీస్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ ను నిషేధించడం.

డిపాజిటరీలు అనగా ఎన్ఎస్ డీ ఎల్ మరియు సీడియస్ ఎల్ కేయస్ బీఎల్ సూచనల ప్రకారం వ్యవహారాధికారం (పవరాఫ్ అట్నారీ)ని పురస్కరించు కొని వ్యవహరించకూడదు.

కె.ఎస్.కె. యొక్క ఒక డీపీ ఖాతా నుండి సెక్యూరిటీల బదిలీపై ఆంక్షలు".

15. కంపెనీ మోసపూరిత కార్యకలాపాల గురించి ఫిర్యాదులు మరియు పత్రికా ప్రకటనలు మరియు

దృశ్య మాధ్యమాలలో నిరంతరం వార్తా కథనాలు వెలువడ్డాయి. పైన పేర్కొన్నవన్నీ ప్రతివాదుల దృష్టిని ఆకర్షించి తద్వారా చట్టంలోని సెక్షన్ 206 కింద 5వ ప్రతివాది–ఆర్‌ఓసీ ద్వారా విచారణకు దారి తీసింది.

16. సెబీ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి వార్తా పత్రికలలో వచ్చిన మోసపూరిత నివేదికల ఆధారంగా, 4వ ప్రతివాది–ప్రాంతీయ డైరెక్టర్, 27-11-2019 నాటి లేఖలో నివేదిక సమర్పించాల్సిందిగా 5వ ప్రతివాది– ఆర్‌ఓసీని ఆదేశించారు.సదరు ఆదేశాలకు అనుగుణంగా, 5వ ప్రతివాది, 03-12-2019 తేది లేఖ ద్వారా ప్రాధమిక సమాచారం కోరారు, అందుకు 13-12-2019న పిటిషనరు సమాధానమిచ్చారు.తదనంతరం, 2వ ప్రతివాది– డైరెక్టరేట్ జనరల్ కార్యాలయం ఈ విషయాన్ని పరిశీలించాలని 5వ ప్రతివాదిని 09-12-2019 లేఖ ద్వారా ఆదేశిస్తూ తదుపరి చర్యల నిమిత్తం నివేదికను సమర్పించాల్సిందిగా కోరింది. తదనుసారం 5వ ప్రతివాది కార్యాలయం 02-12-2020న ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ నివేదికను సమర్పిస్తూ, చట్టంలోని సెక్షన్ 206(1) కింద దర్యాప్తు చేయడానికి అనుమతి కోరింది. 4వ ప్రతివాది– ప్రాంతీయ డైరెక్టర్ 02-01-2020 తేదీ లేఖలో చట్టంలోని సెక్షన్ 206 కింద దర్యాప్తు కొనసాగించాలని 5వ ప్రతివాదిని ఆదేశించారు. అందువల్ల, సెబీ ఉత్తర్వులననుసరించి, ప్రసార మాధ్యమాలు మరియు 31-03-2019 నాటికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలన్స్ షీట్) సమాధానం కోరుతూ పిటిషనరుకు 14-01-2020న నోటీసు జారీ చేసింది.

17. ఆ విధంగా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ కంపెనీ అఫైర్స్ లేఖ నెంబరు.7/ 341/2015 సి ఎల్ II (యస్ ఈ ఆర్) 10-01-2020 న 5వ ప్రతివాదికి చట్టంలోని సెక్షన్ 206(4) కింద పూర్తిస్థాయి విచారణ కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలియజేశారు.ఈ లేఖను 5వ ప్రతివాది 16.01.2020 న అందుకున్నారు. మరియు 17.01.2020 న, 5వ ప్రతివాది చట్టము సెక్షన్ 206 (4) కింద ప్రాథమిక నివేదికను సమర్పించారు.

18. చట్టంలోని సెక్షన్ 206(1) కింద 5వ ప్రతివాది 14-01-2020న జారీ చేసిన నోటీసుకు, పిటిషనరు- కంపెనీ 22-01-2020 తేది లేఖలో నాలుగు వారాల సమయం కోరినప్పటికి కంపెనీ ఎటువంటి సమాచారాన్ని అందించలేదు. దాంతో 5వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 206(3) కింద 27-01-2020న పత్రాలను సమర్పించాలని పిటిషనరు- కంపెనీకి నోటీసు జారీ చేశారు.ఆ రోజున కంపెనీ అధికారులు స్టాఫ్ ఒరిజినల్ పత్రాల కాపీలను వాటితో పాటు మరి కొంత సమాచారాన్ని సమర్పిస్తూ, మిగిలిన వివరాలను అందించడానికి మరికొంత సమయం కోరడంతో నిరాకరించడం జరిగింది.14-01-2020 తేది నోటీసుకు కంపెనీ 03-02-2020న వివరణాత్మక సమాధానం ఇచ్చింది.06-02-2020న న్యూఢిల్లీ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈలోగా, ప్రతివాదులు డబ్ల్యు.పి. నెం.3143/2020లో వెలువరించిన తీర్పు ప్రతిని తీసుకున్నారు.

19. డబ్ల్యు.పి.నెం.3143/2020 లో 14-02-2020 తేది నాటి తీర్పులలోని ఆదేశాలను మరియు పిటిషనరు-కంపెనీ 03-02-2020 తేదీన ఇచ్చిన సమాధానాన్ని పరిగణలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 208 కింద 24-02-2020న 5వ ప్రతివాది- ఆర్ఓసీ నివేదిక సమర్పించింది.

20. చట్టంలోని సెక్షన్ 208 కింద 24-02-2020న 5వ ప్రతివాది సమర్పించిన నివేదికను పరిశీంచడానికి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన పర్యవేక్షణ కమిటీ 25-02-2020న సమావేశమై పిటిషనరు-కంపెనీ మరియు తదితర గ్రూపు కంపెనీలకు సంబంధించిన వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి సిఫార్సు చేసింది.ఈ పరిస్థితుల దృష్ట్యా, 2వ ప్రతివాది, సదరు నివేదికను పరిగణనలోకి తీసుకుని, కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు ఆదేశించాల్సిన అవసరానికి సంబంధించి ఒక నిశ్చితమైన అభిప్రాయానికి వచ్చి విస్తారమైన ప్రజా ప్రయోజనం ఇమిడి ఉన్నందున చట్టంలోని సెక్షన్

212(1)(ఎ) మరియు (సి) కింద కంపెనీ వ్యవహారాల పైన దర్యాప్తును ఆదేశిస్తూ సవాలు చేయబడిన తేదీ. 27-02-2020 నాటి ఉత్తర్వులను జారీ చేశారు.

21. సెక్షన్ 206లోని నిబంధనలు పాటించలేదని మరియు సెక్షన్ 206(4) ప్రకారం పిటిషనరు – కంపెనీకి వ్యక్తిగత విచారణకు అవకాశం ఇవ్వలేదని అది చేసిన ఆరోపణలను కౌంటర్ అఫిడవిట్ లోఖండిస్తూ చెప్పిన విషయం ఏమిటంటే పిటిషనరు సెక్షన్ 206కు ఇచ్చిన వివరణ అసమగ్రంగా ఉందని మరియు చట్టంలోని సెక్షన్ 206(4) ప్రకారం ప్రధానమైన భాగంలో నిర్దేశించిన విధానం ప్రధానమైనదని మరియు చట్టంలోని సెక్షన్ 206(1) మరియు (3) కింద ఏవైనా నోటీసులకు అర్థవంతంగా ఉండే సంభవనీయ చర్య అవసరమన్న విషయాన్ని అది దురుద్దేశమైన అభిప్రాయాలతో పొరపాటుగా అర్థం చేసుకున్నట్టుగా అవగతమయింది. కౌంటర్ అఫిడవిట్ లో ఇంకా వివరిస్తూ చట్టంలోని సెక్షన్ 206(4) స్వతంత్ర నిబంధన. అది ఆర్ఓఎస్ సుమోటోగా (తనకు తానుగా) స్వీకరించి విచారణ నిర్వహించాలని నిర్ణయించే పరిస్థితులను, మరియు అనుసరించాల్సిన ప్రక్రియను వివరిస్తుంది. సెక్షన్ 206(4) కింద అనుసరించాల్సిన విధానంలో *ఉపనిబంధన ప్రకారం* దర్యాప్తు నిర్వహించడానికి వ్యక్తిగత విచారణావకాశం ఇవ్వడమనేది కూడా ఉంది. కానీ ప్రస్తుత కేసులో, 5వ ప్రతివాది-ఆర్ఓసీ చేపట్టిన విచారణ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరిగినది, అందువల్ల, చట్టంలోని సెక్షన్ 206(4) ఒకటో *మినహాయింపు నిబంధన* ప్రకారం, నోటీసు జారీ చేయడానికి, విచారకు అవకాశం కల్పించడానికి ఎలాంటి ఆదేశాము లేదు, ఎందుకంటే 5వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 208 ప్రకారం ప్రభావితం చేయని (నాన్-ఇన్వేసివ్) విచారణ చేసి నివేదిక పంపుతారు. అయినప్పటికీ డబ్ల్యు.పి.నంబరు.3143/2020లో 14-02-2020న ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టంలోని సెక్షన్ 206(1) పురస్కరించుకొని 03-02-2020న పిటిషనరు దాఖలు చేసిన ప్రత్యుత్తరం పరిశీలించి తుది నివేదిక సమర్పించడం జరిగింది.

22. రిట్ అఫిడవిట్ లో చెప్పిన పిటిషనరు –కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సెబితో ఉన్న సమస్యకు సంబంధించిన ప్రాథమిక సారాంశాన్ని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకార్యదర్శికి తెలియజేస్తూ వ్యక్తిగత విచారణకు అభ్యర్ధిస్తూపంపిన ఈ మెయిల్ కు సమాధానంగా 27-02-2020న పిటిషనరు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శిని 05-03-2020 తేది మధ్యాహ్నం సంప్రదించాలని కోరారు;అందుకు సమాధానంగా కంపెనీ, దాని అధికారుల ద్వారా 05-03-2020న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యకర్తను సంప్రదించే బదులు, డబ్ల్యు.పి.నంబరు. 4742/2020 దాఖలు చేశారని, మరియు ఆ సమయానికి, సవాలుకు గురైన ఉత్తర్వులు వెలువబడ్డంతో, సదరు రిట్ పిటిషన్ నిరుపయోగంగా మారింది. (ఇన్ ఫ్రక్షవస్).

23. సవాలుకు గురైన ఉత్తర్వుల పర్యావసానంలో, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు (ఎస్ఎఫ్ఐవో), దర్యాప్తునకు సంబంధించిన నియమిత ఇన్ స్పెక్టర్లు మరియు పిటిషనరు దర్యాప్తునకు సహకరించడానికి బదులుగా, ఇదే అంశంపై రిట్ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని విచారణ, తనిఖీ లేదా దర్యాప్తు చేసే అధికారులు మొత్తం మీద మరియొక నియామకులు సెబీ అనుసరించాల్సిన విధానానికి భిన్నంగా ఉంటారు మరియు పిటిషనరు రెండు విషయాలను కలపడం కోర్టును తప్పుదోవ పట్టించేదిగా ఉందన్నారు.

24. క్యాపిటల్ మార్కెట్ మరియు లిస్టెడ్ కంపెనీలు మరియు మధ్యవర్తులతో వ్యవహరించే చట్టబద్ధమైన సంస్థ సెబీ, ఇది క్యాపిటల్ మార్కెట్లోని కంపెనీల అక్రమ కార్యకలాపాలకు సంబంధించినది. ఇక్కడ ప్రతివాదులు వారికి తెలియకుండా క్లంట్ సెక్యూరిటీలు తాకట్టు పెట్టి రుణాలను పొందడం ద్వారా

కంపెనీ చేసిన మోసం మరియు ఆవిధంగా పొందిన నిధులు తమ సొంత సంస్థల్లోకి మళ్లించుకోవడం గురించి ఆందోళన చెందుతున్నారు. అందువల్ల, చట్టపరిధిలో ఉన్న అధికారులు సెబీ పరిధిలోని అధికారులకు భిన్నంగా ఉన్నందున, చట్టం 18/2013 కింద ప్రారంభించిన ప్రస్తుత దర్యాప్తును సెబీ దర్యాప్తు ముగిసే వరకు నిలిపివేయాలని పిటిషనర్ కోరలేదు.

25. 03-02-2020న పిటిషనరు ఇచ్చిన సమాధానం పరిగణనలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 208 కింద తుది నివేదిక సమర్పించిన తర్వాత, పర్యవేక్షణ కమిటీ 25-02-2020న దానిని పరిశీలించింది. అన్ని వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, 2వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 212(1) (ఎ) మరియు (సి) కింద యస్ఎఫ్ఐవోను దర్యాప్తు జరపాల్సిందిగా సవాలుకు గురైన ఉత్తర్వులు వెలువరించింది, మరియు, ఆ తర్వాత 03-03-2020న ఎస్ ఎఫ్ఐవో/ఇన్వో/ఏఓఐ/19580/2020 ద్వారా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయడానికి ఇన్ స్పెక్టర్లను నియమించారు.

26. ప్రతివాదులు తెలిపిన వివరాల ప్రకారం చట్టంలోని సెక్షన్ 212 కింద పరిశీలన లేదా విచారణ పిటిషనరు – కంపెనీ చెప్పినట్టుగా దాని పని తీరును గాని లేదా దాని ఉద్యోగుల మరియు దాని ప్రతిష్టను గాని ఏ విధం గాను ప్రభావితం గావించదు. ప్రతివాదులు ఇంకా తెలిపిన వివరాల ప్రకారం దర్యాప్తు త్వరగా ముగించడానికి సహకరించే బదులు పిటిషనరు అదే అంశంపై రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ ఆలస్యం చేసే ఎత్తు గడలు అవలంబిస్తున్నారు, మరియు, అందువల్ల రిట్ పిటిషన్లు కొట్టివేయాలని కోరారు.

3. కౌంటర్ అఫిడవిట్ ను మూడవ ప్రతివాది దాఖలు చేశారు.అందులో సవాలుకు గురైన 27-02-2020 తేది ఉత్తర్వుల ప్రకారం 3వప్రతివాది చర్యలను ప్రారంభించినట్లుగా

తెలియజేయబడింది.

28. పిటిషనరు డబ్ల్యు.పి.నంబరు.5024/2020లో ప్రత్యుత్తరం (రిజాయిండర్) దాఖలు చేశారు మరియు రిట్ అవిడవిట్ లో చేసిన వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ, సెక్షన్ 206లోని సబ్–సెక్షన్ (4) ఇతర నిబంధనలైన సబ్ సెక్షన్ (1) నుండి (3) స్వతంత్రమైనవని మరియు సెక్షన్ 206లోని సబ్ సెక్షన్ (4) కింద ఉన్న ఒకటో మినహాయింపు నిబంధన ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 5వ ప్రతివాది దర్యాప్తు జరిపినందున, విచారణావకాశం కల్పించాల్సిన అవసరం లేదని ప్రతివాదుల వైఖరి.ఆ సబ్ సెక్షన్ (4) కూడా సెక్షన్ 206లోని అంతర్భాగమే. అందువల్లే, 5వ ప్రతివాది–అర్వోసి, చట్టంలోని సెక్షన్ 208 కింద నివేదిక సమర్పించే ముందు విచారణకు అవకాశం కల్పించాలి.కౌంటర్ అఫిడవిట్ లో చెప్పబడిన అధికారిక ప్రతివాదుల మధ్య సూచనలు/ఆదేశాలు, చట్టంలోని సెక్షన్ 206(4) ప్రకారం విచారణ మొదలు పెట్టేందుకుకేనన్న విషయం పిటిషనరుకు జారీ చేసిన నోటీసుల్లో సూచించలేదు, మరియు వాటిని పిటిషనరులకు దొరికే అవకాశం కూడా కలగజేయలేదు.

29. చట్టంలోని సెక్షన్ 206(4) కింద దర్యాప్తు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన 2వ ప్రతివాది 10–01–2020 తేదీన రాసిన లేఖకు 14–02–2020న డబ్ల్యు.పి.నంబరు.3143/2020ను పరిష్కరించేటప్పుడు ఈ కోర్టు దృష్టికి తీసుకురాలేదు.సెక్షన్ 208 కింద నివేదిక సమర్పించే ముందు, చట్టంలోని సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4)లోని ఒకటో మినహాయింపు నిబంధన ప్రకారం దర్యాప్తు నిర్వహించినా, పిటిషనరును విచారణకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది.ఈ కోర్టు కూడా పిటీషనరుకు అవకాశం కల్పించాలని ప్రతివాదులను ఆదేశించింది, కాని అలాంటి అవకాశం కల్పించలేదు.అందువల్ల, పిటిషనరు సవాలుచేయబడిన ఉత్తర్వులను రద్దు పర్చాల్సిందిగా కోరుతున్నారు.

30. ప్రత్యుత్తరం (రిజాయిండర్)తో పాటు పిటిషనరు తరపు న్యాయవాది, చట్టం ప్రకారం దర్యాప్తును నిర్వహించడానికి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన డిపార్ట్మెంట్ అంతర్గత చెలామణి కోసం ఉద్దేశించిన మాన్యువల్ ప్రతిని దాఖలు చేశారు.

31. పిటిషనరు తరపున విద్యాంవంతుడైన న్యాయవాది శ్రీ అవినాష్ దేశాయ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి వాదనలను వినిపిస్తూ పిటిషనరు చట్టంలోని సెక్షన్ 206(1) కింద 1వ ప్రతివాది జారీ చేసిన 14-01-2020 తేదీ నోటీసుకు సమాధానంగా, అడిగిన సమాచారం అపరిమితంగా ఉండడం వల్ల మరింత సమయమివ్వాల్సిందిగా కోరుతూ పిటిషనరు 20-01-2020న లేఖ సమర్పించారు.అయితే, 5వ ప్రతివాది పిటిషనరు అభ్యర్ధనను పరిగణనలోకితీసుకోకుండా, పిటిషనరు-కంపెనీ నిర్వహించే ఒరిజనల్ పత్రాలు/రిజిస్టర్లు సమర్పించాల్సిందిగా చట్టంలోని సెక్షన్ 206 (3) కింద 24-01-2020న నోటీసు జారీ చేసింది. దాంతో 27-01-2020న పిటిషనరు – కంపెనీ అధికారులు 5వ ప్రతివాది ముందు హాజరై, ప్రాధమిక సమాధానం సమర్పించి మరింత సమయం కోరుతూ, విచారణావకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. కానీ మళ్లీ సమయం ఇవ్వడానికి గాని, విచారణావకాశం గాని ఇవ్వకపోవడంతో పిటిషనరు బలవంతముగా డబ్ల్యు.పి. నంబరు.2143/2020 దాఖలు చేయాల్సి వచ్చింది.

32. విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది వాదనలను కొనసాగిస్తూ డబ్ల్యు.పి. నంబరు.3143/2020 విచారణ సమయంలో, ప్రతివాదుల తరపున విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్, 03-02-2020న పిటిషనరు ఇచ్చిన సమాధానం ప్రతివాదులు పరిశీలిస్తారని పిటిషనరుకు విచారణావకాశం కల్పిస్తూ చట్ట ప్రకారం దర్యాప్తు కొనసాగిస్తారని విస్పష్టంగా పేర్కొన్నారు.

సహాయ సొలిసిటర్ జనరల్ నివేదించిన ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ కోర్టు 14-02-2020న రిట్ పిటిషను పరిష్కరిస్తూ పిటిషనరు సమర్పించిన వివరణ పరిగణనలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 206(1) కింద విచారణ కొనసాగించాల్సిందిగా ప్రతివాదులను ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.కాని 5వ ప్రతివాది 24-02-2020 తేదీ నివేదికను సమర్పించే సమయంలో, చట్టంలోని సెక్షన్ 208 కింద విచారణావకాశం ఇవ్వలేదు. ఇది సహజ న్యాయ సూత్రాల నిబంధనల ఉల్లంఘనే కాకుండా దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశించడానికి ఆధారభూతం కాజాలదు.

33. విద్యాంతుడైన సీనియర్ న్యాయవాది వాదనలను కొనసాగిస్తూ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ 20-02-2020న ఈ మెయిల్ ద్వారా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి సెబీతో ఉన్న సమస్యల సారాంశాన్ని తెలియపరచి వ్యక్తిగత విచారణ కోరారు.అందుకు సమాధానంగా 05-03-2020 తేది మధ్యాహ్నం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలవాలని పిటిషనరుకు 27-02-2020న ఈ మెయిల్ వచ్చింది. కానీ ఆ తేది నాటికే, 24-02-2020 నాటిదర్యాప్తు నివేదిక ఆధారంగా విచారణకు ఆదేశిస్తూ సవాలుకు గురైన ఉత్తర్వులు 27-02-2020న వెలువడ్డాయి.ఇది కూడా సహజ న్యాయసూత్రాల నిబంధనల ఉల్లంఘనకు మరో ఉదాహరణ.ప్రస్తుత రిట్ పిటిషనరులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసే వరకు, 24-02-2020 నాటి నివేదిక ప్రతిని పిటిషనరుకు అందుబాటులో ఉంచలేదని ఆయన నివేదించారు.

34. ఆయన వాదనలు కొనసాగిస్తూ సెక్షన్ 206(1) కింద దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు, సెక్షన్ 206(4) కింద పూర్తి స్థాయి విచారణ కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, అందువల్ల, సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4)లోని ఒకటో మినహాయింపు నిబంధన ప్రకారం కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించినందున, నోటీసు జారీ చేయడం, విచారణావకాశం ఇచ్చే అవసరం లేదన్నది

ప్రతివాదుల వైఖరి అని వివరించారు. ప్రతివాదుల ఈ వాదన అంగీకారయోగ్యమైనది కాదు, ఎందుకంటే చట్టంలోని సెక్షన్ 206(4) కింద ప్రధాన నిబంధన నోటీసు జారీ చేయడం, విచారణావకాశం కలిగించడం తప్పనిసరి మరియు నిబంధన ప్రకారం కూడా, కేంద్ర ప్రభుత్వం, అనివార్య పరిస్థితులు నెలకొన్నాయనిభావించిన పక్షంలో ఈ సబ్ సెక్షన్ అనగా చట్టంలోని సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4) ప్రకారం దర్యాప్తు కొనసాగించాలని రిజిస్ట్రార్ ను ఆదేశించే అధికారం కలిగి ఉంది, అది విచారణకు ముందు నోటీసు జారీ చేయడం మరియు విచారణావకాశం కలిగించడం తప్పనిసరి. అందువల్ల, ఒకటో మినహాయింపు నిబంధన కేవలం కంపెనీల రిజిస్ట్రార్ ను దర్యాప్తు తగిన రీతిలో సబ్ సెక్షన్ లోని విధి విధానాలను అనుసరించి జరపాలన్న అధికారాన్నికేంద్ర ప్రభుత్వానికి అదనంగా కల్పిస్తుంది.

35. ఏదేమైనా, ఆయన వాదనలను కొనసాగిస్తూ, దర్యాప్తునకు ఆదేశించడమనేది కంపెనీ మరియు తదితర గ్రూపు కంపెనీల భావితవ్యాన్ని ప్రమాదంలోకి నెడుతుందని మరియు ఉద్యోగస్తుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందని, అందువల్ల, సహజ న్యాయ సూత్రాలైన నోటీసు జారీ చేయడం మరియు విచారణావకాశం కలిగించడం అనేవి తొలగించడానికి లేదు. ఇంతేకాకుండా, పైన పేర్కొన్నట్లుగా, విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ ఈ కోర్టు ముందు డబ్ల్యు.పి.నంబరు.3143/2020లో పిటిషనరుకు విచారణావకాశం ఇవ్వడం జరుగుతుందని స్పష్టమైన హామీ ఇచ్చారు. అందువల్ల పిటిషనరుకు విచారణవకాశం ఇవ్వకపోవడం మూలాన, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ, చట్టంలోని సెక్షన్ 208 కింద 5వ ప్రతివాది సమర్పించిన 24-02-2020 నివేదిక విశ్వసించదగినదిగా లేదు.

36. విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది వాదనలను కొనసాగిస్తూ చట్టంలోని సబ్ సెక్షన్ (4) లోని ఒకటో మినహాయింపు నిబంధన ప్రకారం విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ఓసిని ఆదేశించవచ్చని, అయితే అటువంటి ఆదేశం ఇచ్చే ముందు, సబ్ సెక్షన్ (4)లో పేర్కొన్న విధంగా

పరిస్థితులు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రాధమికంగా సంతృప్తి చెందాలి మరియు ఆవిధమైన *సంతృప్తి కలిగించే* కారణాలను ఉత్తర్వులలో నమోదు చేయాల్సి ఉందని, అప్పుడు మాత్రమే ఆర్ఓసిని చట్టం లోని సెక్షన్ 206 సబ్ సెక్షన్ (4) ప్రకారం ప్రస్తుత కేసులో దర్యాప్తు చేయడానికి ఆదేశించవచ్చని నివేదించారు. ప్రస్తుత కేసులో, రెండవ ప్రతివాది 10.01.2020 తేదీన చట్టము సెక్షన్ 206 (4) కింద పూర్తి స్థాయి విచారణను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేశారు.అందువల్ల, కేంద్ర ప్రభుత్వం ఆవిధంగా కారణాలను పేర్కొనకపోవడం చట్టంలోని నిబంధనలకు విరుద్ధమని వివరించారు.

37. విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది ఇంకా వాదనలను కొనసాగిస్తూ సవాలు చేయబడిన ఉత్తర్వులలో 2వ ప్రతివాది 24-02-2020 తేది నివేదికని మాత్రమే పరిగణనలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) కింద పేర్కొన్న అధికారాలు వినియోగిస్తూ, కేంద్ర ప్రభుత్వం పిటిషనరు – కంపెనీ మరియు తదితర గ్రూపు కంపెనీల మోసపూరిత స్వభావాలను పరిశీలించడానికి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా యస్ యఫ్ ఐఓ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయానికి వచ్చిందని 2వ ప్రతివాది తెలిపారు. న్యాయవాది వాదనలను వినిపిస్తూ, అయితే 2వ ప్రతివాది అలాంటి అభిప్రాయానికి రావడానికి గల కారణాలను నిర్దిష్టంగా వివరించలేదని నివేదించారు.మరో మాటలో చెప్పాలంటే, 2 వ ప్రతివాది, యాంత్రిక పద్ధతిలో, స్వతంత్రంగా మరియుస్సు ఉపయోగించకుండా, ఎస్ఎఫ్ఐఓ ద్వారా కంపెనీ వ్యవహారములు దర్యాప్తునకు ఆదేశించడానికి అభిప్రాయాన్ని రూపొందించడానికి పరిస్థితులను గుర్తించకుండా లేదా ప్రస్తావించకుండా, ఆక్షేపించిన ఉత్తర్వును ఆమోదించారన్నది అతని వాదన.

38. సీనియర్ న్యాయవాది వాదనలను కొనసాగిస్తూ కంపెనీ కార్యకలాపాల పైన యస్ యఫ్ ఐఓ దర్యాప్తు తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉన్నందున చట్టబద్ధ ప్రక్రియ అనుసరించాలని మరియు వాస్తవాల ఆధారంగా 2వ ప్రతివాది తనదైన అభిప్రాయమంటూ ఒకటి ఏర్పరచుకోవాలని

నివేదించారు. ఆయన ఇంకా వాదనలను వినిపిస్తూ 2వ ప్రతివాది ఒక నిశ్చితాభిప్రాయానికి రావడమే కాదు, దర్యాప్తును ఎస్ ఎఫ్ ఐవో కు అప్పగించాల్సిన అవశ్యకతను పరిశీలించాలి. అయితే ఈ దశలు సవాలు చేయబడిన ఉత్తర్వులలో లేకపోవడం వల్ల అది చెల్లదు. ఫలితంగా ఎస్ఎఫ్ఐవో జారీ చేసిన నోటీసులు కూడా చెల్లుబాటు కావని నివేదించారు.

39. పైన పేర్కొన్న వాదనకు మద్దతుగా, మేదక్ డయాసిస్ ఆఫ్ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (208(1) ఎయల్డి734) కేసులో హైదరాబాదులోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లోని వివేకవంతుడైన సింగిల్ జడ్జి వెలువరించిన తీర్పు మరియు పరమేశ్వర్ దాస్ అగర్వాల్ వర్సెస్ అడిషినల్ ***డైరెక్టర్ (2016 యస్ సి సి ఆన్ లైన్ బాంబే 9276) కేసులో హైకోర్టు లోని ద్విసభ్య ధర్మాసనం*** (డివిజన్ బెంచ్) వెలువరించిన తీర్పులను సీనియర్ న్యాయవాది పరిగణనలోకి తీసుకున్నారు.

---

[1] 2018 (1) ఏ ఎల్ డి 734
[2] 2016 ఎస్సిసి ఆన్ లైన్ బాంబే 9276

40. మరోవైపు, ప్రతివాదుల తరపున విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ శ్రీ యన్. రాజేశ్వర రావు కౌంటర్ ఆవిడవిట్ లోని వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ, సెబీ ఉత్తర్వులు, మీడియా నివేదికలు మరియు 31-03-2019 వరకు పిటిషనరు దాఖలు చేసిన ఆస్తి అప్పుల పట్టి (బాల్యన్స్ షీట్) ఆధారంగా 5వ ప్రతివాది – ఆర్ఓసీ, చట్టంలోని సెక్షన్ 206(1) కింద 14-01-2020న నోటీసు జారీ చేశారు మరియు ముందుగా పిటిషనరు సమయం కోరినప్పటికీ, నిరాకరించారు, అయినప్పటికి 03-02-2020న పిటిషనరు వివరణాత్మక సమాధానం దాఖలు చేశారని నివేదించారు. 5వ ప్రతివాది పిటిషనరు – కంపెనీ సంబంధించిన పత్రాల పరిశీలనలో ఉండగా, 2వ ప్రతివాది 10-01-2020 లేఖ

ద్వారా చట్టంలోని సెక్షన్ 206(4) ప్రకారం పిటిషనరు – కంపెనీ వ్యవహారాల విషయంలో పూర్తి స్థాయి విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లుగా తెలియవచ్చిందని తెలిపారు. విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ ఇంకా వాదనలను వినిపిస్తూ చట్టంలోని సెక్షన్ 206(1) కింద పిటిషనరు డబ్ల్యు.పి.నంబరు.3143/2020 దాఖలు చేశారని మరియు ఈ కోర్టు 14-02-2020న పిటిషనరు 03-02-2020న దాఖలు చేసిన సమాధానాన్ని పరిశీలించాల్సింది గాను మరియు చట్టంలోని సెక్షన్ 206(1) ప్రకారం ఓ నిర్దిష్ట సమయానికి విచారణ ముగించాల్సింది గాను ఆదేశించింది. తదనుసారం, ఈ కోర్టు ఆదేశాల ప్రకారం, 5వ ప్రతివాది-ఆర్ఓసి, 03-02-2020న దాఖలు చేసిన సమాధానాన్ని పరిశీలించి కంపెనీ కార్యకలాపాల పైన విచారణకు సిఫారసు చేస్తూ చట్టంలోని సెక్షన్ 208 కింద వివరణాత్మకమైన నివేదికను సమర్పించిందని నివేదించారు.

41. 24-02-2020 తేదీ నివేదికను సమర్పించడానికి ముందు చట్టంలోని సెక్షన్ 206(4) కింద పిటిషనరు కోరిన ప్రకారం విచారణావకాశం కల్పించలేదన్న పిటిషనరు కేసును, ఉదహరిస్తూ విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్, ఒకవేళ కంపెనీల రిజిస్ట్రార్, సదరు నిబంధనల ప్రకారం సుమోటోగా విచారణ చేపట్టినట్లయితే అతను అవసరమైన నోటీసు జారీ చేసి విచారణావకాశం కంపెనీకి ఇవ్వాలని నివేదించారు. కానీ, ప్రస్తుత కేసులో, ఇప్పటికే పైన చెప్పిన విధంగా, కేంద్ర *ప్రభుత్వం చట్టంలోని* సెక్షన్ 206(4) కింద పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం, చట్టంలోని సెక్షన్ 206(4) ఒకటో నిబంధన ప్రకారం తన అధికారం వినియోగిస్తూ కంపెనీల రిజిస్ట్రార్ ను విచారణ జరపాల్సిందిగా ఆదేశించినప్పుడు, ఎలాంటి నోటీసు జారీ చేసే అవసరం గాని, లేక విచారణావకాశం ఇవ్వవలసిన అవసరం గాని లేదు, ఎందుకంటే ఆ దశలో 5వ ప్రతివాది నిర్వహించిన దర్యాప్తు దురాక్రమణతో కూడిన విచారణ కాదన్న కారణంగా .

అయితే 14-02-2020న ఈ కోర్టు డబ్ల్యు.పి.నంబరు.3143/2020లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం 03-02-2020న పిటిషనరు దాఖలు చేసిన సమాధానం పరిశీలించిన 5వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 208 కింద 24-02-2020న నివేదికను సమర్పించారు మరియు దాని ఆధారంగా, 2వ ప్రతివాది సవాలుకు గురైన ఉత్తర్వులు జారీ చేశారు, అందువల్ల ఎలాంటి మినహాయింపు పొందడానికి లేదని సవివరంగా నివేదించారు.

42. ఆయన ఇంకా వాదనలను కొనసాగిస్తూ 25-02-2020న పర్యవేక్షణ కమిటీ నిర్వహించిన సమావేశంలో 5వ ప్రతివాది నివేదికను కూడా పరిశీలించి పిటిషనరు – కంపెనీ కార్యకలాపాలను దర్యాప్తు చేయవల్సిందిగా సిఫార్సు చేసిందని నివేదించారు.

43. విద్యావంతుడైన సహాయ సోలిటర్ జనరల్ వాదనలు కొనసాగిస్తూ పిటిషనరు- కంపెనీ మోసపూరిత కార్యకలాపాల ఆరోపణలకు సంబంధించి ప్రతివాదుల వద్ద సమగ్ర సమాచారం ఉందని, అందువల్లే, పిటిషనరు-కంపెనీ కార్యకలాపాలు మోస పూరితం లేక చట్ట విరుద్ధమైన ప్రయోజనాల కోసం *జరుగుతున్నాయని మరియు* చట్టంలోని నిబంధనల అనుసారం కాదని, మరియు చట్టంలోని సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4) లోని ఒకటో నిబంధన ప్రకారం పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది మరియు 2వ ప్రతివాది 10-01-2020న 5వ ప్రతివాదికి రాసిన లేఖలో ప్రత్యేకంగా సంతుష్టి ప్రతిబింబించకపోయినప్పటికి, పిటిషనరు పైన ఆరోపణ విషయంలో ప్రతివాదుల దగ్గర తగినంత సమాచారం ఉండడంతో, చట్టంలోని సెక్షన్ 206(4) కింద దర్యాప్తు ఆదేశించడానికి కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందింది, అందువల్ల సంతృప్తికి కారణాలు నమోదు చేయకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదని నివేదించారు.

44. విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ ఇంకా వాదనలు వినిపిస్తూ పిటిషనరు తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది పరిగణనలోకి తీసుకున్న తీర్పులు ప్రస్తుత కేసులోని పరిస్థితులకు వర్తించవని నిర్ధారించారు, ఆ కేసుల్లో సవాలు చేయబడిన ఉత్తర్వులు ఎస్ ఎఫ్ ఐ ఓ ద్వారా కంపెనీ వ్యవహారాలు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఏర్పడినట్లుగా సూచించలేదు.కానీ ప్రస్తుత కేసులో, 5వ ప్రతివాది సమర్పించిన నివేదిక ఆధారంగా కంపెనీ కార్యకలాపాల పైన ఎస్ ఎఫ్ ఐ ఓ ద్వారా దర్యాప్తు జరిపించాల్సిన అవసరముందని, పిటిషనరు –కంపెనీ చేసినట్లుగా చెప్పబడుతున్న మోసపూరిత స్వభావాన్ని పరిశీలించాల్సిన అవసరముందని, 2వ ప్రతివాది ఒక అభిప్రాయానికి వచ్చారు.

45. ఈ వాదనలతో, విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ రిట్ పిటిషన్లను కొట్టివేయాల్సిందిగా కోరారు.

46. పైన పేర్కొన్న విషయాలు, విద్యావంతుడైన న్యాయవాది వాదనల దృష్ట్యా ఈ కింది అంశాలు పరిశీలించాల్సి ఉంది:

1. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన దర్యాప్తు, ఇంకా కంపెనీల రిజిస్ట్రార్, 5వ ప్రతివాది 24-02-2020న సమర్పించిన నివేదిక చట్టంలోని సెక్షన్ 206(4) కు అనుగుణంగా ఉందా?
2. పిటిషనరు – కంపెనీ కార్యకలాపాల వ్యవహారాలలో దర్యాప్తు ఆదేశించడానికి 2వ ప్రతివాది ఏర్పరచుకున్న

అభిప్రాయం చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) యాక్టుకి అనుగుణంగా ఉందా?

47. వాదాంశం1. **ఈ అంశాన్ని** విచారణ చేయడానికి చట్టంలోని 206, 207 మరియు 208 సెక్షన్లు

పరిశీలించాల్సిన అవసరముంది. సదరు నిబంధనలను, అవసరం మేరకు, కింద పొందు

పరచడమైనది:

## 206. సమాచారం కోరడానికి, పుస్తకాల తనిఖీకి మరియు విచారణలు నిర్వహించడానికి అధికారం:

(1) (1) ఒక కంపెనీ దాఖలు చేసిన ఏదైనా పత్రం యొక్క పరిశీలన లేదా రిజిస్ట్రార్ స్వీకరించిన సమాచారంపై, అతను కంపెనీకి సంబంధించిన మరింత సమాచార మేదైనా లేదా వివరణ లేదా ఇతరత్రా పత్రాలు ఏవైనా అవసరమని భావిస్తే ఆయన ఒక వ్రాత పూర్వక నోటీసు ద్వారా కంపెనీని కోరవచ్చు. ---

(a) (ఎ) అటువంటి సమాచారం లేదా వివరణకు లిఖిత పూర్వకంగా అందజేయడం; లేదా

(b) (బి) అటువంటి పత్రాలను నోటీసులో పేర్కొన్న దానికంటే సముచిత సమయంలో సమర్పించడం.

(2) (2) సబ్ సెక్షన్ (1) కింద నోటీసు అందిన తర్వాత కంపెనీ మరియు సంబంధిత అధికారాల కర్తవ్యం, అట్టి సమాచారాన్ని లేదా వివరణను వాళ్లకు తెలిసినంత వరకు అధికారిక సమాచారం లేదా వివరణ అందించాలి మరియు రిజిస్ట్రార్ నిర్దేశించిన సమయం లోపు గాని లేక పొడిగించిన సమయంలోపు గాని ఆ పత్రాలను రిజిస్ట్రార్ కి సమర్పించాలి:

అయితే అటువంటి సమాచారం లేదా వివరణ ఏదైనా గత కాలానికి సంబంధించినట్లయితే, ఆ కాలంలో కంపెనీ నియామకంలో ఉన్న అధికారులు, రిజిస్ట్రార్ రాత పూర్వకంగా ఇచ్చిన నోటీసు ద్వారా ఆ విధంగా కోరినట్లయితే వారు కూడా తమకు తెలిసినంత వరకు అధికారిక సమాచారం లేదా వివరణ అందించాలి.

(3) ఒకవేళ సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన సమయంలోగా సమాచారం లేదా వివరణ రిజిస్ట్రార్ కు సమర్పించకపోతే లేదా రిజిస్ట్రార్ పరిశీలనలో సమర్పించబడిన పత్రాలు అసంపూర్తిగా ఉన్నా లేక పత్రాలను పరిశీలించేటప్పుడు కంపెనీలో అసంతృప్తికరమైన వ్యవహారాలు ఉన్నాయని, మరియు పూర్తి మరియు న్యాయమైన సమాచారం వెల్లడించకపోతే, అతను, మరో వ్రాత పూర్వక నోటిసు ద్వారా, తన తనిఖీ నిమిత్తం అవసరమైన అదనపు ఖాతా పుస్తకాలు, పుస్తకాలు,పత్రాలు మరియు అతనికి అవసరమైన వివరణ అతను నోటీసులో సూచించిన ప్రాంతంలో సమయానికి, సమర్పించాలి:

అయితే ఈ సబ్ సెక్షన్ కింద ఏదైనా నోటీసు జారీ చేయడానికి ముందు, రిజిస్ట్రార్ అటువంటి నోటీసు జారీ చేయడానికి తన కారణాలని లిఖిత పూర్వకంగా నమోదు చేయాల్సి ఉంటుంది.

(4) రిజిస్ట్రార్ వద్ద లభించే సమాచారం ఆధారంగా లేదా అతనికి అందిన సమాచారం ఆధారముగా లేదా ఎవరైనా వ్యక్తి ఇచ్చిన ప్రాతినిధ్యం ఆధారంగా కంపెనీ వ్యాపారం మోసపూరితంగా లేదా చట్ట విరుద్ధమైన ప్రయోజనం కోసం జరుగుతోందని లేదా చట్టంలోని

నిబంధనలు సబబుగా లేవని లేదా పెట్టుబడిదారుల ఫిర్యాదులు పరిష్కరించబడడం లేదని భావించినట్లయితే, రిజిస్ట్రార్ లిఖిత పూర్వక ఉత్తర్వు ద్వారా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన ఆరోపణల గురించి తెలియజేసిన తర్వాత, తాను నిర్దేశించిన సమయంలో నిర్దిష్ట అంశాలపై ఏదేని సమాచారం లేదా వివరణ సమర్పించాలని కంపెనీని కోరవచ్చు మరియు తను అవసరమని భావించినట్లయితే కంపెనీకి సముచిత విచారణావకాశం కల్పించి దర్యాప్తు కొనసాగించాలి.

అయితే, పరిస్థితుల దృష్ట్యా, విచారణ అవసరమని కేంద్ర ప్రభుత్వం సంతృప్తి కరంగా భావించినట్లయితే ఈ సబ్ –సెక్షన్ కింద విచారణ కొనసాగించడానికి రిజిస్ట్రార్ లేదా అది నియమించిన ఇన్ స్పెక్టర్ ను ఆదేశించవచ్చు.

**సెక్షన్ 207 తనిఖీ మరియు విచారణ నిర్వహణ :**(1) రిజిస్ట్రార్ లేదా ఇన్ స్పెక్టర్, సెక్షన్ 206 కింద ఖాతా పుస్తకాలు మరియు ఇతర పుస్తకాలు మరియు పత్రాలను కోరేటప్పుడు. అటువంటి పత్రాలన్నింటిని రిజిస్ట్రార్ లేదా ఇన్ స్పెక్టర్ కు సమర్పించడం మరియు రిజిస్ట్రార్ లేదా ఇన్ స్పెక్టరుకు అవసరమైన ఫారంలో నివేదికలు, సమాచారం లేదా వివరణ అందించడం మరియు అటువంటి పరిశీలనకు సంబంధించి రిజిస్ట్రార్ లేదా ఇన్ స్పెక్టరుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడం ప్రతి డైరెక్టర్, అధికారి లేదా కంపెనీకి సంబంధించిన ఇతర ఉద్యోగి విధి.

**సెక్షన్ 208. చేసిన తనిఖీపై నివేదిక: రిజిస్ట్రారు** లేదా ఇన్ స్పెక్టరు, అకౌంట్ బుక్స్ తనిఖీ చేసిన తర్వాత లేదా సెక్షన్ 206 కింద విచారణ చేసిన తర్వాత మరియు సెక్షన్ 207 కింద కంపెనీ యొక్క ఇతర పుస్తకాలు మరియు పత్రాలు తనిఖీ చేసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వానికి అలాంటి పత్రాలు ఏవైనా ఉంటే వాటితో సహ లిఖిత పూర్వక నివేదన సమర్పించాలి మరియు సదరు రిపోర్టు, అవసరమైతే, సిఫార్సు చేస్తూ కంపెనీ కార్యకలాపాల పైన ఇంకా దర్యాప్తు అవసరమైన పక్షంలో తన కారణాలు వివరించాలి.

48. పైన పేర్కొన్న నిబంధనలు చదివిన తర్వాత, కంపెనీ దాఖలు చేసిన ఏదైనా పత్రం పరిశీలన మీదట లేదా అందుకున్న సమాచారం ఆధారంగా, మరింత సమాచారం లేదా వివరణ లేదా కంపెనీకి సంబంధించిన ఇతర పత్రాలు అవసరమని రిజిస్ట్రార్ అభిప్రాయపడితే, అటువంటి సమాచారం లేదా వివరణకు అందించాలని, అటువంటి పత్రాలను సమర్పించాలని అతను నోటీసు జారీ చేయవచ్చని సెక్షన్ 206 సబ్ సెక్షన్ (1) స్పష్టం చేస్తుంది. సెక్షన్ 206, సబ్ సెక్షన్ (2) ప్రకారం, అటువంటి సమాచారం లేదా వివరణ అందించడం మరియు రిజిస్ట్రార్ కోరిన అటువంటి పత్రాలను సమర్పించడం కంపెనీ బాధ్యత. సబ్ సెక్షన్ (2) ప్రకారం కంపెనీ అందించిన అటువంటి సమాచారం మరియు పత్రాలు సరిపోవని రిజిస్ట్రార్ అభిపాయ పడినట్లయితే, లేదా సమర్పించిన పత్రాల పరిశీలన తర్వాత, కంపెనీలో అ సంతృప్తికరమైన వ్యవహారాలు ఉన్నాయన్ని మరియు అవి పూర్తి సమాచారం మరియున్యాయమైన వివరణ వెల్లడించటం లేదని సెక్షన్ 206, సబ్ సెక్షన్ (3) ప్రకారం భావించినట్లయితే అతను మరో లిఖిత పూర్వక నోటీసు ద్వారా కారణాలను నమోదు చేస్తూ, తనకు అవసరమైన అదనపు ఖాతా పుస్తకాలు, పుస్తకాలు, పత్రాలు మరియు వివరణను తన పరిశీలిన కోసం కంపెనీని కోరవచ్చు. సెక్షన్ 206 కింద రికార్డులు సమర్పించాలని రిజిస్ట్రార్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా కంపెనీ డైరెక్టర్లు లేదా ఇతర అధికారులు లేదా ఉద్యోగులపై తనిఖీ మరియు విచారణ బాధ్యతను విధించేలా సెక్షన్ 207 వ్యవహరిస్తుంది.

49. సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4) ప్రకారం, ఆర్ఓసీ అధికార పరిధి స్వయం ప్రేరిత (సుమోటు)

*స్వభావం కలిగి* ఉంటుంది, ఎందుకంటే అతనికి అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, లేదా అతనికి అందిన సమాచారం ఆధారంగా, లేదా కంపెనీ వ్యాపారాన్ని మోసపూరిత లేదా చట్టవిరుద్ధమైన ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్నారని లేదా చట్టంలోని నిబంధనలను పాటించడం లేదని, లేదా మదుపర్ల ఫిర్యాదులను పరిష్కరించడం లేదని ఎవరైనా నివేదన పత్రం సమర్పిస్తే, సదరు ఆరోపణలకు తగిన సమాధానం ఇవ్వాల్సిందిగా నోటిసు జారీ చేయడానికి మరియు తగిన విచారణావకాశాన్ని కంపెనీకి ఇచ్చిన తర్వాత విచారణ చేపట్టడానికి ఆర్ఓసీకి సంపూర్ణ అధికారం ఉంటుంది.

50. సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4)లోని ఒకటో మినహాయింపు ప్రకారం ఒకవేళ కేంద్ర ప్రభుత్వం సమర్థించదగిన పరిస్థితులు ఉన్నాయని భావించినట్లయితే, ఈ సబ్ సెక్షన్ కింద దర్యాప్తు చేయడానికి రిజిస్ట్రార్ లేదా కేంద్ర ప్రభుత్వం నియమించే ఇన్ స్పెక్టర్ ఈ సెక్షన్ కింద విచారణ చేపట్టడానికి ఆదేశించవచ్చు.

51. చట్టంలోని సెక్షన్ 206(2) కింద పూర్తి స్థాయి విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన 10-01-2020 తేది లేఖను ప్రస్తావిస్తూ, దరఖాస్తుదారు తరపు సీనియర్ న్యాయవాది వాదనలను వినిపిస్తూ ఆ లేఖలో విచారణకు అవసరమయ్యే పరిస్థితులతో కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందిన విషయం ప్రతి బింబించలేదని అందువల్ల ప్రతివాదుల కేసుకు అది హాని కలిగిస్తుందని నివేదించారు.

52. పిటిషనరు తరపున సీనియర్ న్యాయవాది వాదనల ప్రకారం, 10-01-2020 తేది లేఖలో కారణాలేవీ నమోదు చేయబడలేదు, అయితే సెక్షన్ 206 సబ్ సెక్షన్ (4) కింద కారణాలను నమోదు చేయాల్సిన అవసరం లేదని, మరియు ఇది కేవలం ప్రభుత్వాన్ని సంతృప్తి పరచడానికి మాత్రమే ఆదేశిస్తున్నట్టుగా సూచిస్తోంది.

53. కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం వార్తా పత్రికల కథనాలు సెబీ ఉత్తర్వులు, 31-03-2019 నాటికి పిటిషనరు సమర్పించిన ఆస్తి అప్పుల పట్టి (బ్యాలన్ షీట్) వంటి పరిస్థితులు పిటిషనరుకు సెక్షన్ 206(1) కింద నోటీసు జారీ చేయడానికి దారి తీశాయి. పరిశీలన ప్రక్రియ కొనసాగుతున్నపుడు, రెండవ ప్రతివాది కూడా 10-01-2020 తేది ఎఫ్ నెం.07/341/2015/సీఎల్-ii (ఎస్ఇఆర్) ద్వారా చట్టంలోని సెక్షన్ 206(4) కింద పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని కార్యాలయాన్ని ఆదేశించింది. ఈ విధమైన వాస్తవాలు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వద్ద ఎలాంటి సమాచారము లేదని చెప్పడానికి లేదు, అదే తృప్తి చెందే విధంగా సబ్ సెక్షన్ లో పేర్కొన్న విషయాలు, చట్టంలోని సెక్షన్ 206(4) కింద 5వ ప్రతివాదిని విచారణ కొనసాగించాల్సిందిగా ఆదేశించడానికి ఉన్నాయి. అందువల్ల, విచారణ కొనసాగించడానికి పరిస్థితులు సంతృప్తికరంగా ఉన్నాయనడానికి గల కారణాలను ఉదహరించకపోవడం, ప్రతివాదులు కేసుకు హానికరమని చెప్పాడనికి లేదు, ఎందు కంటే ఆ అవసరం చట్టంలో సూచించబడ లేదు.. ఈ అంశం విచారణ నిమిత్తంనోటీసు జారీ చేస్తే దశలో ఉందని, ఈ దశలో ఎటువంటి న్యాయ నిర్ణయము లేదా అభిప్రాయం ఏర్పడలేదని గమనించాలి మరియు ఇది ప్రాథమిక దశలో మాత్రమే ఉంది, మరియు వాటి ఉల్లంఘన వ్యక్తికి ఇవ్వబడిన హక్కులు ఏవైనా అతిక్రమించినట్లుగా పరిణమించి నట్లయితే తప్ప ప్రతి ఒక్క దశలో, సహజ న్యాయ సూత్రాలను నొక్కి చెప్పడానికి లేదు. అందువల్ల, ఈ విషయంలో దరఖాస్తుదారు వాదన తిరస్కరించబడింది.

54. చట్టంలోని సెక్షన్ 206 కింద పేర్కొన్న మినహాయింపు వివరణ విషయానికి వస్తే, గమనించాల్సిందేమిటంటే సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4) మరియు సదరు సబ్ సెక్షన్ లోని ఒకటో మినహాయింపు విపులంగా స్పష్టపరుస్తుంది, ఆర్ఓసీ తన సొంత (సుమోటు) అధికార పరిధిలో

సెక్షన్ 206 సబ్ సెక్షన్ (4) లేదా చట్టంలోని సెక్షన్ 206(4) యొక్క ఒకటో మినహాయింపు కింద కేంద్ర *ప్రభుత్వ ఆదేశాల* ప్రకారం ఆర్ఓసీ కంపెనీకి వ్యతిరేకంగా చేసిన ఆరోపణల గురించి దానికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని మరియు నోటీసులో పేర్కొన్న విషయానికి సంబంధించి ఏదైనా సమాచారం లేదా వివరణ సమర్పించాలని కంపెనీని కోరడం మరియు అతను సబబని భావిస్తే, కంపెనీకి సముచిత వ్యక్తిగత విచారణావకాశం సమకూర్చిన తర్వాత, దర్యాప్తు అమలు పరచాలని స్పష్టంగా తెలియజేస్తుంది. చట్టంలోని సెక్షన్ 206 సబ్ సెక్షన్ (4) లోని 'వ్యక్తిగత విచారణావకాశం' అనే పదాలు తప్పని సరిగా 'వ్యక్తిగత విచారణ' అనే భావం స్ఫురింపజేస్తాయి అన్న దృష్టి కోణాన్ని కేసులోని దృష్టాంతాలు మరియు వాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకుని పరిశీలించాల్సిన అవసరముంది.

55. ***ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్, వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ (2000(1)ఎ*** యల్ డి388) కేసులో అప్పటి గౌరవనీయ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి మినరల్ కన్ సెషన్ రూల్స్ లో 12వ నిబంధనను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం, చెప్పు కోవడానికి అవకాశం *కల్పించడం మరియు లిఖిత పూర్వక కారణాల* ***పేర్కొనబడి అవి దరఖాస్తు చేసిన మొత్తం ప్రాంతానికి*** *లేదా కొంత ప్రాంతానికి సంబంధించి తీర్పు వెలువరిస్తూ "చెప్పుకోవడానికి అవకాశం" అనేది మౌఖిక మరియు "వ్యక్తిగత విచారణ'కు ఉద్దేశించింది కాదు. షోకాజ్ నోటీసు జారీచేసిన తర్వాత పిటిషనరు సమర్పించిన లిఖిత పూరక వివరణ పరిగణనలోకి తీసుకున్న తర్వాత, ఆశించే మైనింగ్ లైసెన్స్ కోసం* పిటిషనరు దరఖాస్తును తిరస్కరించడం క్రమబద్ధమైనదేనని నిర్ధారిస్తూ ఆవిధమైన నిర్ణయాన్ని వ్యక్తిగత విచారణావకాశాన్ని తిరస్కరించారన్న కారణంగా సవాలు చేయడానికి లేదని తీర్పు నిచ్చారు. వివేకవంతుడైన జడ్జి, మధ్యప్రదేశ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [(1966)1యస్ సిఆర్ 466=ఎఐఆర్ 1966 యస్సి671], కార్పోరుండమ్

యూనివర్సెల్ లిమిటెడ్ వర్సెస్ సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ టాక్సెస్(1988 సప్లిమెంట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ టాక్సెస్(1988 సప్లి మెంట్(2) యస్ సి సి 462), మరియు యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ జీసస్ సేల్స్ కార్పోరేషన్ [(1964)4 యస్ సి సి69] కేసులలో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులను, విదేశీ తీర్పులను కూడా పరిగణనలోకి తీసుకుని ఈ విధంగా చెప్పారు:

50. "మౌఖిక విచారణ అనేది వినికిడిలో అంతర్భగం కాదు, పరిస్థితులు (స్పష్టత అవసరం – సిక్) ఎంతో అసాధారణంగా ఉంటే *తప్ప*, మౌఖిక విచారణ లేకుండా ఓ వ్యక్తి సమర్థవంతమైన వాదన వినిపించలేడు. ఆడీ ఆల్టర్మ్ పార్టెమ్ (రెండో కక్షిదారు విన్నపం వినాలి– ఇద్దరి విన్నపాలను వినాలి) *సూత్రానికి ప్రతి కేసులోనూ* పూర్తి న్యాయ విచారణ అవసరం లేదు. వినడానికి అవకాశం అంటే మాఖీకంగా వినడానికి తప్పని సరిగా అవకాశం ఇవ్వాలని కాదు. ఇది విచారణా స్వభావం మరియు ఇవ్వబడిన కేసులో పాల్గొన్న హక్కు స్వభావం మీద ఆధారడి ఉంటుంది. ఆస్తి హక్కుల స్వేచ్ఛను ప్రతికూల ప్రభావాన్ని చూపే ధోరణి కలిగిన ఒక ఉత్తర్వు లేదా నిర్ణయం నోటీసు మరియు మౌఖిక విచారణతో ముందుకు సాగాలి. ఆస్తి హక్కులు లేదా స్వేచ్ఛల ప్రమేయం లేని చాలా కేసుల్లో, మౌఖిక విచారణ రకం వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది–అటువంటి కేసుల్లో మౌఖిక విచారణ చాలా మేర ట్రిబ్యునల్ లేదా న్యాయ నిర్ణయ సంస్థ యొక్క అభిప్రాయాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. అటువంటి న్యాయ నిర్ణయం లేని చోట మౌఖిక విచారణ అవసరం ఉండకపోవచ్చు. ఈ నిర్ణయం ప్రస్తుతం ఉన్న కొన్ని హక్కులను లేదా స్వాధీనతను తొలగించిన సందర్భాలలో అటువంటి మౌఖిక విచారణ అవసరం కావచ్చు."

48. 56. ఈ విధంగా, పైన పేర్కొన్న కేసుల్లో చెప్పబడిన సూత్రాల నుండి 'వినడానికి అవకాశం' అంటే మౌఖిక విచారణకు తప్పని సరిగా అవకాశం కల్పించడం కాదని, మరియు ఇది విచారణ స్వభావం మరియు ఇవ్వబడిన కేసులో ఉంటుందని స్పష్టమవుతోంది. ఆస్తి హక్కుల స్వేచ్ఛాను ప్రతికులా ప్రభావిత పరచే ధోరణి కలిగిన ఒక ఉత్తర్వు లేక నిర్ణయం నోటీసు ఇంకా మౌఖిక విచారణతో పాటు ముందుకు సాగాలి మరియు అలాంటి న్యాయ నిర్ణయం లేని చోట మౌఖిక విచారణ అవసరం లేదని, మరియు ఇది ట్రిబ్యునల్ లేదా న్యాయ నిర్ణేతల సంస్థ అభిప్రాయాలపై విస్తారంగా ఆధారపడి ఉంటుంది.

---

[3] 2000 (1)ఏఎల్టి 388
[4] (1966) 1 ఎస్‌సిఆర్ 466 = ఏ ఐ ఆర్ 1966 ఎస్ సి 671
[5] 1989 సప్లిమెంట్ (2) ఎస్ సి సి 462
[6] (1996) 4 ఎస్ సి సి 69

57. పైన పేర్కొన్న సూత్రాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ చట్టంలోని సెక్షన్ 208 కింద నివేదిక సమర్పించే ముందు 5వ ప్రతివాది పైన పేర్కొన్న సెక్షన్ 206(4) ప్రకారం నిర్దేశించిన విధానం అనుసరించారా అనేది పరిశీలించాల్సిన అవసరముంది.

58. పైన పేర్కొన్న వాస్తవాలు, సెబీ నిబంధనల ఉల్లంఘన, మరియు సెబీ దర్యాప్తు ప్రస్తుత స్థితికి సంబంధించి కొన్ని ప్రసార మాధ్యమాల నివేదికలను సంబంధించిన సమాచారం కోరుతూ 5వ ప్రతివాది-కంపెనీల రిజిస్ట్రార్ 03-12-2019న నోటీసు జారీ చేశారు.5వ ప్రతివాది అడిగిన సమాచారం తెలియజేస్తూ పిటిషనరు 13-12-2019న లేఖను సమర్పించినట్లు పేర్కొన్నారు.ఆ తర్వాత, సెబీ ఆదేశాలు, ప్రసార మాధ్యమాల నివేదికలు, మదుపరుల ఫిర్యాదులు మరియు 31-03-2019 నాటికి ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) ఆధారంగా చట్టంలోని సెక్షన్ 206(1) కింద 14-01-2020 తేదీన 5వ ప్రతివాది నోటీసు జారీ చేశారు.

59. ఈ అంశం చట్టంలోని సెక్షన్ 206(1) కింద నోటీసు జారీ చేసే దశలో ఉన్నప్పటికీ, కౌంటర్ అఫిడవిట్ లో చెప్పిన ప్రకారం 16-01-2020న 2వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 206(4) కింద పూర్తి స్థాయి విచారణ నిర్వహించడానికి 10-01-2020 తేదీ లేఖ ద్వారా కేంద్రప్రభుత్వం ఆమోదించిన విషయం తెలియజేశారు.అయితే, పైన చర్చించిన విధంగా, ఆర్ఓసీ చట్టము 206 లోని ఉప-చట్టము (4) కింద లేదా పైన పేర్కొన్న ఉప-చట్టము యొక్క మొదటి వినాయింపు కింద విచారణ చేపడుతుందా, అతను ఈ ఉప-చట్టము కింద లెక్కించిన పరిస్థితులను పరిశీలించేటప్పుడు ఈ ప్రక్రియను అనుసరించాలి.

60. చట్టంలోని సెక్షన్ 206(1) కింద 14-01-2020 తేదీన జారీ చేసిన నోటీసుకు

అనుగుణంగా, పిటిషనరు 22-01-2020 తేదీన లేఖ ద్వారా నాలుగు వారాల సమయం కోరినట్లు పేర్కొన్నారు.ప్రతివాది కోరిన ప్రకారం పత్రాలు సమర్పించకపోవడంతో, 5వ ప్రతివాది- పిటిషనరు కంపెనీని తన కార్యాలయంలో 27-01-2020 తేదిమధ్యాహ్నం 3 గంటలకు కొన్ని ఒరిజినల్ పత్రాలు, రిజిస్టర్లను సమర్పించాల్సిందిగా ఆదేశిస్తూ చట్టంలోని సెక్షన్ 206 (3) కింద 24-01-2020 తేదీన నోటీసు జారీ చేసినట్లుగా కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్నారు.

61. పిటిషనరు కేసులోని వివరాల ప్రకారం 27-01-2020 తేదీన కంపెనీ అధికారులు ఒరిజినల్ పత్రాలను మరియు ప్రాథమిక సమాచారాన్ని సమర్పిస్తూ మరిన్ని పత్రాలను సమర్పించడానికి మరికొంత సమయంతోపాటు వ్యక్తి గత విచారణావకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. కోరిన ప్రకారం సమయం ఇవ్వడానికి 5వ ప్రతివాది నిరాకరించారు. అయితే, పిటిషనరు 03-02-2020న వివరణాత్మక సమాధానం సమర్పించారు.

62. ఆ దశలో, 5వ ప్రతివాది జారీ చేసిన 03-12-2019, 14-01-2020 ఇంకా 24-01-2020 తేదీల నోటీసులను సవాలు చేస్తూ పిటిషనరు డబ్ల్యు.పి. నంబరు.3143/2020 దాఖలు చేశారు మరియు ఈ కోర్టు 14-02-2020న సదరు రిట్ పిటిషనరులో తీర్పు వెలువరిస్తూ పిటిషనరు- కంపెనీ సమర్పించిన వివరణ సక్రమంగా పరిగణనలోకి స్వీకరించి చట్టంలోని సెక్షన్ 206(1) కింద పిటిషనరు పైన మొదలు పెట్టిన విచారణ కొనసాగించాలని మరియు సాధ్యమైనంత త్వరలో, ఈ తీర్పు ప్రతి అందిన రోజు నుంచి ఆరు మసాలలోగా విచారణ ముగించాలని ప్రతి వాదులను ఆదేశించింది. కోర్టు ఆదేశాల పట్ల పిటిషనరులు సంతృప్తి వ్యక్తపరిచారు. తదనుసారం, 5వ ప్రతివాది 03-02-2020న పిటిషనరు దాఖలు చేసిన వివరణాత్మక సమాధానం పరిశీలించి, చట్టంలోని సెక్షన్ 208 కింద 24-02-2020న

నివేదికను సమర్పించారు.

63. పైన పేర్కొన్న వాస్తవాలు ఇంకా కారణాల దృష్ట్యా మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని కేసులో (పైన వివరించబడిన 60 వివేకవంతుడైన సింగిల్ జడ్జి నిర్దేశించిన వాస్తవ సూత్రాలను దృష్టిలో ఉంచుకుని, పిటిషనరు 03-02-2020న వివరణాత్మక సమాధానం సమర్పించినందున మరియు ఈ కోర్టు 14-02-2020న డబ్ల్యు.పి.నంబరు.3143/2020లో పిటిషనరు- కంపెనీ 03-02-2020న దాఖలు చేసిన వివరణాత్మక సమాధానం పరిశీలించి చట్టంలోని సెక్షన్ 206(1) కింద విచారణ కొనసాగించాల్సిందిగా ప్రతివాదులను ఆదేశిస్తూ వెలువరిచిన తీర్పును కూడా దృష్టికి తేవడంతోనూ ఇంకా ఈ కోర్టు వెలువరించిన ఉత్తర్వులలోని ఆదేశాలను అమలు పరుస్తూ పిటిషనరు సమర్పించిన వివరణాత్మకమైన సమాధానం పరిశీలించి... 5వ ప్రతివాది సెక్షన్ 208 ప్రకారం దర్యాప్తు నివేదికను సమర్పించారు మరియు సెక్షన్ 206(4) కింద పేర్కొన్న ప్రక్రియను అనుసరిచలేదన్న కారణంగా లేదా విచారణకు అవకాశం నిరాకరించారన్న కారణంగా సదరు నివేదికను సవాలు చేయడానికి లేదని ఈ కోర్టు భావించడమైనది.

64. ఆ ప్రకారం పరిశీలనార్థం వచ్చిన 1వ వాదాంశం ప్రతివాదుల పరంగా అంగీకార సూచక సమాధానం ఇవ్వడమైనది.

49. **వాదాంశము సంఖ్య.2:65.** వాదాంశం 2: ఈ అంశం పరిశీలించడానికి చట్టంలో పేర్కొన్న సంబంధిత నిబంధనలను గమనించడం ఆవశ్యకం.

**212. సిరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టి గేషన్ ఆఫీస్ (ఎస్ ఎఫ్ ఐవో) ద్వారా కంపెనీ వ్యవహారాల దర్యాప్తు:**

(1) (1) సెక్షన్ 210లోని నిబంధనలకు భంగం కలుగకుండా కేంద్ర ప్రభుత్వం అభిప్రాయంలో, కంపెనీ వ్యవహారాలను సీనియర్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు ద్వారా దర్యాప్తు చేయించడం ఆవశ్యకం అని భావించినపుడు;

(a) **(ఎ) సెక్షన్ 208 కింద రిజిస్ట్రార్ లేదా ఇన్స్ స్పెక్టర్ నివేదిక అందిన తర్వాత;**
(b) (బి) ఒక కంపెనీ ఆమోదించిన ప్రత్యేక తీర్మానం ప్రకారం దాని వ్యవహారాలు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని తెలిసినప్పుడు;
(సి) **ప్రజా ప్రయోజనాల కోసం; లేదా**
(డి) ఏదేని కేంద్ర ప్రభుత్వ విభాగం లేదా రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధన మేరకు, కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్వు ద్వారా, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసుకు మరియు దాని డైరెక్టరుకు, సదరు కంపెనీ వ్యవహారాల దర్యాప్తును అప్పగించవచ్చును మరియు ఆ సంస్థ డైరెక్టర్, అటువంటి దర్యాప్తు అవసరమని భావించినప్పుడు ఆ ప్రకారమైన పదవికి ఇన్స్ స్పెక్టర్లను నియమించవచ్చు.

2) మరియు ఈ చట్టం కింద కేంద్ర ప్రభుత్వం ఏదైనా కేసును సీరియస్ ఫ్రాడ్ ఇన్స్ వెస్టిగేషన్ ఆఫీసుకు దర్యాప్తు నిమిత్తం, మారేతర కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు గాని దర్యాప్తు కొనసాగించడానికి లేదు, అటువంటి కేసులో, ఆ విషయంలో ఈ చట్టం కింద ఏ కార్యాలయమైనా మరియు ఒకవేళ అటువంటి దర్యాప్తు ఏదైనా ఇప్పటికే మొదలు పెట్టి ఉంటే, దాన్ని ముందుకు వెళ్లనీయకుండా సంబంధిత ఏజెన్సీ ఆ నేరాలకు సంబంధించిన ఈ చట్టం ప్రకారం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టింగ్ కార్యాలయానికి బదిలీ చేయాలి.

........"

66. కేంద్ర ప్రభుత్వం నియమించే ఇన్ స్పెక్టర్లు ఈ సెక్షన్ పేర్కొన్న పరిస్థితులలో కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు ఆదేశించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని సెక్షన్ 210 సూచిస్తుంది.సెక్షన్ 212 సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ ద్వారా కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు సంబంధించినది.ప్రస్తుత

కేసులో, సెక్షన్ 212, సబ్ సెక్షన్(1)లోని క్లాజులు (ఎ) మరియు (సి) కింద దర్యాప్తు ఆదేశించబడింది.సదరు నిబంధనను గమనించినట్లయితే, సెక్షన్ 210కి భంగకరం కాకుండా, కేంద్ర ప్రభుత్వం, రిజిస్ట్రార్ లేదా ఇన్స్ స్పెక్టర్ నివేదికని సెక్షన్ 208 స్వీకరించినప్పుడు; కంపెనీ దాని కార్యకలాపాలను దర్యాప్తు చేయాల్సిన అవసరముందని ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించిన సమాచారం; ప్రజాహితం గాను లేదా; కేంద్ర ప్రభుత్వానికి లేదా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విభాగం విజ్ఞప్తి పై, ఎస్ఎఫ్ఐవో చేత కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయించాల్సిన ఆవశ్యకత ఉందని భావించిన పక్షంలో, అది ఉత్తర్వుల ద్వారా, కంపెనీ వ్యవహారాల దర్యాప్తును ఎస్ ఎఫ్ఐవో కు అప్పగించవచ్చని స్పష్టమవుతోంది.

67. ఒక్క మాటలో చెప్పాలంటే, సెక్షన్ 212లోని సబ్ సెక్షన్ (1) కింద పేర్కొన్న ఆధారాల ద్వారా అందుకున్న సమాచారం గనక పరిశీలించినట్లయితే, ఎస్ఎఫ్ఐఓ కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు ఆదేశించాల్సిన అవసరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పరచుకునే,'అభిప్రాయం' సర్వోన్నతం.ఒక అభిప్రాయాన్ని ఏర్పచు కోవడానికి కారణాలు నమోదు చేయాల్సిన అవసరం ఉందని సదరు సెక్షన్ ప్రత్యేకంగా చెప్పనప్పటికీ, ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకోవడానికి, ప్రాధమిక పరిస్థితులు కూడా అనుసరించే ఉంటాయని చెప్పకనే చెబుతున్నాయి.

68. పిటిషనరు తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది వాదనలను వినిపిస్తూ చట్టంలోని సెక్షన్ 212(1) (ఎ) మరియు (సి) కింద ఎస్ఎఫ్ఐవో దర్యాప్తునకు ఆదేశించే ముందు, 2వ ప్రతివాది ఎస్ఎఫ్ఐవో ద్వారా కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు ఆదేశించడానికి అవసరమైన పరిస్థితులను నమోదు చేయలేదు మరియు 24-02-2020న 5వ ప్రతివాది ఇచ్చిన నివేదికను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు మరియు ఎస్ఎఫ్ఐవో ద్వారా కంపెనీ వ్యవహారాల పైన దర్యాప్తు ఆదేశించడానికి తన తెలివిని వినియోగించలేదు, అందువల్ల సవాలుకు గురైన ఉత్తర్వులు సమర్ధనీయం

కాదని విన్నవించారు.

69. పిటిషనరు మరో వాదన ప్రకారం సెబీ పరిశీలనలో ఉన్న (సబ్ జుడిస్) ప్రస్తుత దర్యాప్తు ముందుకు సాగదు,మరియు ఈ అంశంపై తీర్పు వెలువడే వరకు ఆగాల్సి ఉంటుంది.

70. మరోవైపు, వివేకవంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ వాదనలను వినిపిస్తూ సవాలుకు గురైన ఉత్తర్వులు కచ్చితంగా చట్టంలోని సెక్షన్ 212(1) (ఎ) మరియు (సి)కి అనుగుణంగా ఉందని నివేదించారు.

71. విద్యావంతుడైన సహాయ సొలిసిటర్ జనరల్ వాదనలను కొనసాగిస్తూ కంపెనీల చట్టం అధీనంలోని అధికారులు సెబీ అధీనంలోని అధికారుల కంటే విభిన్నం. అందువల్ల, పిటిషనరు వాదన, ప్రతివాదులు చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) కింద దర్యాప్తు కొనసాగించాడనికి లేదని, మరియు వాళ్లు సెబీ ప్రొసీడింగుల తీర్పు వెలువడే వరకు ఆగాలన్న వాదన సమర్ధనీయం కాదు, అందుకు కారణం అధికారులు అవలంబించిన ప్రక్రియ విభిన్నమైనది కావడమే.

72. సవాలుకు గురైన ఉత్తర్వులు పరిశీలించిన మీదట వెల్లడైన విషయమేమంటే 5వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 208 కింద సమర్పించిన నివేదికను 2వ ప్రతివాది పరిశీలించి, పిటిషనరు-కంపెనీ మరియు తదితర గ్రూపు కంపెనీలకు సంబందించిన వ్యవహారాలలో తీవ్రమైన మోసాలను క్షుణ్ణంగా తనిఖీ చేయటానికి మరియు విస్తారమైన ప్రజా ప్రయోజనం ఇమిడి ఉన్నందున దర్యాప్తు చేయాల్సిన అవసర ముందన్న అభిప్రాయానికి వచ్చి సదరు కంపెనీ కార్యకలాపాలను ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తు జరిపించాలని ఉత్తర్వులు వెలువరించారు.

73. 1956 చట్టంలోని సెక్షన్ -237 కంపెనీ కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు వ్యవహారానికి సంబంధించినది మరియు ఆ నింబంధనలోని సబ్ సెక్షన్ (బి) ప్రకారం కంపెనీ

వ్యవహారాల దర్యాప్తునకు కేంద్ర ప్రభుత్వం ఒక అభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. ఆ నిబంధన 2013 చట్టంలోని 213వ సెక్షనకు పోలి ఉంటుంది. ఏది ఏమైనా ఒక అభిప్రాయానికి వచ్చి దర్యాప్తునకు ఆదేశించడమైనది కేంద్ర ప్రభుత్వ పరిపాలనాధికార పరిధిలోని వ్యవహారం కాబట్టి, ఈ విషయంలో న్యాయ ప్రమాణాలు ప్రస్తుత వివాదాన్ని పరిష్కరించడంలో గణనీయంగా సహకరిస్తాయి.

74. పర్మేశ్వర్ దాస్ అగర్వాల్ కేసులో, (పైన వివరించిన 2) బాంబే హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్), బెరియమ్ కెమికల్స్ వర్సెస్ కంపెనీ లా బోర్డ్[(1966) సప్లిమెంట్ యస్ సి సి ఆర్ 311] ***మరియు రోహ్టాస్ ఇండస్ట్రీస్ వర్సెస్ ఎస్.డి. అగర్వాల్ [(1969)1*** యస్ ***సి సి325] కేసుల్లో గౌరవనీయ సుప్రీం కోర్టు*** ఇచ్చిన తీర్పునకు పరిగణనలోకి తీసుకుని ఈ విధంగా చెప్పింది:

"40. ఆ ప్రకారంగా, ఒక అభిప్రాయం అనేది ఏర్పడాలి అనే నియమం ఉంది. ఆ అభిప్రాయం వ్యక్తిగతమైనది కావచ్చు, కానీ అత్యావశ్యకమైన (స్టైన్/క్యానాన్) అనుమతికి సంబంధించిన పరిస్థితుల ఉనికి ప్రదర్శించబడాలి. ఆ విధంగా ఉనికిలో ఉన్న పరిస్థితులపై ఒక అభిప్రాయాని కొచ్చామని చెప్పడానికి ఈ నిబంధన ప్రభుత్వాన్ని అనుమతిస్తుందని భావించడం సమంజసం కాదు. పరిస్థితుల ఉనికి ఓ నిబంధన, అభిప్రాయం అనేది ఏర్పడేందుకు ముఖ్యమైనది, పరిస్థితుల ఉనికిని ప్రశ్నించినప్పుడు, వాటిని కనీసం ప్రాధమికంగా నిరూపించాల్సి ఉంటుంది.

47...... అయినప్పటికీని, దాని టైటిల్ ప్రకారం, సెక్షన్ 212 కింద కంపెనీ కార్యకలాపాలను ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తు చేయించాల్సిన అవసరముందని కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం పైన ఆధారపడి ఉంటుంది.ఆ అభిప్రాయం సెక్షన్ 208 ప్రకారం రిజిస్ట్రార్ గాని లేదా ఇన్ స్పెక్టర్ నివేదికను ఆధారం చేసుకుని తీర్మానించాల్సి ఉంటుంది;కంపెనీ తన కార్యకలాపాలను దర్యాప్తు చేయాలని ప్రత్యేక తీర్మానం ఆమోదించిన సమాచారం ఆధారంగా;ప్రజాహితం కోసం లేక; కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వానికి గాని చెందిన ఏ విభాగమైన కోరినట్లయితే.సెక్షన్ 211 ప్రకారం, ఒక కంపెనీకి సంబంధించిన మోసపూరిత కార్యాకలాపాలపై దర్యాప్తు చేయడానికి ఎస్ఎఫ్ఐవో ఏర్పాటు చేయబడింది.ఇది ఒక ప్రత్యేక కార్యలయం ఇది ఒక డైరెక్టర్ నాయకత్వంలో ఉంటుంది మరియు కేంద్ర ప్రభుత్వంచే, సెక్షన్ 211లోని సబ్ సెక్షన్ (2) లో పేర్కొన్న విధంగా, ఎంపిక చేయబడి నియమించబడ్డ వివిధ విభాగానికి చెందిన సామర్ధ్యం, నిజాయితీ మరియు అనుభవం కలిగి ఎంపిక చేయబడి నియమించబడ్డ నైపుణ్యం కలిగిన వ్యక్తులను కలిగి ఉంటుంది.సెక్షన్ 212లోని వివిధ సబ్ సెక్షన్లలో పేర్కొన్నట్లుగా విస్తృత అధికారాలతో ఉన్న ఈ కార్యాలయం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు బాధ్యతలను అప్పగించబడిన తర్వాత దాని ప్రమేయం ఏ విధంగా ఉండబోతుందో సూచిస్తాయి.ఒక కంపెనీ సంబంధించిన మోసపూరిత కార్యకపాలకు సంబంధించిన దర్యాప్తులను ఆ

కంపెనీ స్వభావం ప్రకారం అప్పగించాల్సి ఉంటుంది.వాటి పరిమితి మరియు తీవ్రత సెక్షన్ 211 మరియు సబ్ సెక్షన్ (2)లో పేర్కొన్న విధంగా నిపుణుల ప్రమేయం అవసరం.అందువల్ల సెక్షన్ 212, సబ్ సెక్షన్ (1) కింద ఉన్న అధికారాన్ని వినియోగించేటప్పుడు కేంద్ర ప్రభుత్వం కంపెనీ కార్యకలాపాలనుదర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయానికి రావడం మాత్రమే కాకుండా ఇంకా సదరు దర్యాప్తులు యస్ఎఫ్ఐవోకు అప్పగించాలి."

---

7 (1966) సప్లై ఎస్సీఆర్ 311
8 (1969) 1 ఎస్సీసీ 325

50. . సునైల్ హోటల్స్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ***ఢిల్లీ హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) ఈ కింది*** విధంగా తీర్పు చెప్పింది:

30. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 212లో ప్రజా ప్రయోజనాలను పరిరక్షించేందుకు అటువంటి దర్యాప్తు అవసరమైన పక్షంలో ఎస్ఎఫ్ఐఓ చేత దర్యాప్తునకు ఆదేశించే విచక్షణాధికారం కేంద్ర ప్రభుత్వానికి అప్పగించారు.కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని సవాలు చేసే స్పష్టమైన హక్కు ఈ చట్టం మూలంలో లేకపోవడం వాస్తవం.ఏమైనప్పటికీ, నిర్ణయం మీద సంపూర్ణ విచక్షణాధికారం ఇస్తుందని దీని అర్థం కాదు మరియు దాని నిర్ణయం పర్యవసానంలో అజేయమైన పరిసమాప్తికి చేరుకుంటుంది. . బెరియమ్ కెమికల్స్ ( పైన వివరించబడినది) లో చెప్పినట్లుగా, దర్యాప్తు ఉత్తర్వు అనేది పరిపాలనాత్మకమైన ఉత్తర్వు.

"మరియు దర్యాప్తునకు ఒసగబడిన విచక్షణాధికారం పరిపాలనాత్మకమైనది. న్యాయబద్ధమైనది కాదు. ఎందుకంటే దాని వినియోగం ఏవిధంగానూ కంపెనీ హక్కులకు భంగం కలిగించడం గాని లేదా తీవ్రమైన పరిమాణామాలకు దారి తీయడం గాని జరగదు, ఉదాహరణకు కంపెనీ వ్యాపారానికి ఆటంకం కలిగించడం వంటివి."

31. పరిపాలనాత్మక ఉత్తర్వుకావడంతో, ప్రభుత్వం ఈ సెక్షన్ కింద ఒక అభిప్రాయానికి రావడం అత్యావశ్యకం మరియు అలా అభిప్రాయానికి రావడంలో కొన్నిలోపాలు న్యాయబద్ధమైనవని కోర్టులకు చెందిన న్యాయశాస్త్రం పదే పదే ధృవీకరించింది.

..........

47. ప్రస్తుత కేసులో తగినంత సమాచారం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయలేదని అయితే ప్రాథమికంగా ఇది న్యాయము సహేతుకం కాదని మరియు చట్ట వ్యతిరేకమని 'సునైర్' సవాలు చేసింది.ఈ ప్రతిపదికన వారు ఒక అభిప్రాయానికి రావడంలో బుద్ధి చతురత లోప భూయిష్టంగా ఉన్నదని వివరించారు. కంపెనీల చట్టం 2013, సెక్షన్ 212 కింద జారీ చేసిన దర్యాప్తు ఉత్తర్వుల కారణాలు సత్యసంధతకు నిదర్శనంగా, న్యాయ సమ్మతంగా ఉండేందుకు కచ్చితత్వాన్ని సవాలు చేయాల్సిన అవసరముంది. ఒక కంపెనీ కార్యకాలపాలను దర్యాప్తునకు ఆదేశించే నిర్ణయాన్ని సమీక్షించడంలో కోర్టులు అమలు చేయగల సమీక్షా ప్రమాణాన్ని వివరించాడానికి, ఉత్తర్వు చేసే అధికార స్వభావం, నిర్వహించే దర్యాప్తు స్వభావం మరియు కంపెనీ పై అటువంటి దర్యాప్తు

ప్రభావాలను ముందుగా అర్థం చేసుకోవడం తప్పని సరి.

48. రోహస్త్ *ఇండస్ట్రీస్ (పైన* వివరించబడినది) కేసులో, మెజారిటీ తీర్పు కంపెనీలపై పడే దృఢమైన ప్రభావాన్ని ఉటంకిస్తూ ఈ క్రింది మాటల్లో చెప్పింది:

“సెక్షన్ 235 కింద కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే ముందు కొన్ని ముందస్తు నిబంధనలను నెరవేర్చాల్సి ఉంటుంది.సెక్షన్ 235 ఇంకా క్లాజ్ (ఎ) లేదా (బి)కంపెనీ సభ్యులు దాఖలు చేసిన దరఖాస్తులకు, దర్యాప్తునకు అవసరమయ్యే శ్రేష్టమైన కారణాలున్నాయని నిరూపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వాన్ని సమర్థించే సాక్ష్యం అవసరం మరియు కేంద్ర ప్రభుత్వం ఓ ఇన్ స్పెక్టర్ నియమించే ముందు, దర్యాప్తు ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయలకు మించకుండా, దానికి సబబుగా తోచిన నగదుకి దరఖాస్తుదారు నుంచి హామీ పత్రం అవసరమతుంది.235 మరియు 236 సెక్షన్లలో ఉన్న నిబంధనల ద్వారా ఒక కంపెనీ కార్యకలాపాలను దర్యాప్తు చేయడమనేది చాలా తీవ్రమైన అంశంగా శాసన మండలి భావించింది మరియు శ్రేష్టమైన కారణాలుంటే తప్ప ఆదేశించరాదు/ కూడదు అన్న విషయం సుస్పష్టమే.సెక్షన్ 237(బి) కింద దర్యాప్తు వాస్తవాలను కనుగొనే స్వభావంతోకుడి ఉన్నదనేది వాస్తవం. ఇన్స్ స్పెక్టర్ సమర్పించిన నివేదిక ఎవరిని బద్దులను గావించదు. ప్రభుత్వం ఆ నివేదిక ఆధారంగా వ్యవహరించాల్సిన అవసరం లేదు, ఈ విషయంలో కంపెనీ తన అభిప్రాయం తెలియ పర్చాల్సి ఉంటుంది. విపత్కరం అయినా కానీ – తీవ్రమయినా సరే– అయినప్పటికీ ఇన్ స్పెక్టర్ నియామకం విపరీతమైన ప్రచారం పొందే అవకాశం ఉంది, అవకాశాలు ప్రతికూల ప్రభావం చూపుతాయి.అందువల్ల సంతృప్తికరమైన కారణాలు ఉంటే తప్ప ఉత్తర్వులు జారీ చేయరాదు.

49. కంపెనీ వ్యవహారాల దర్యాప్తు దాని వాటాదారులు మరియు సాధారణ ప్రజల విశ్వాసంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉన్నందున, అటువంటి దర్యాప్తును ఆదేశించే ముందు, నిర్ణయాధికారి సంబంధిత అన్ని సముచిత వాస్తవాలను స్వయంగా అంచనా వేయాలి. ”

51. పైన పేర్కొన్న తీర్పుల సారాంశం ప్రకారం, చట్టంలోని సెక్షన్ 212 (1) కింద కేంద్ర ప్రభుత్వం సబ్ సెక్షన్ లోని ఉపనిబంధనలు (ఎ నుంచి డి) ప్రకారం ఎస్ఎఫ్ఐవోచేత కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయించాలిసిన అవసరముంది.

---

[9] 2019 ఎస్సీసీ ఆన్లైన్ డెల్ 6465

ఆ విధంగా ఎస్ ఎఫ్ఐఓ చేత కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు చేయించాలన్న అభిప్రాయానికి రావడానికి అవసరమైన నిశ్చిత పరిస్థితుల ఉనికిని కోర్టు ప్రశ్నించినప్పుడు రుజువు చేయగలిగేలా ఉండాలన్న పరిస్థితిని చెప్పకనే చెబుతోంది.కంపెనీ నిర్వహణలోను మరియు దాని అవకాశాల పట్ల దర్యాప్తుతో తీవ్రమైన ప్రభావం పడుతుంది కాబట్టి దర్యాప్తును ఆదేశించే ముందు అధికార సంస్థ తత్ సంబంధ సమస్త వాస్తవాలపై మదింపు చేయాల్సి *ఉంటుంది.ఇంకా ఒక* నిశ్చిత అభిప్రాయానికి వచ్చి దర్యాప్తునకు ఆదేశించడం కేంద్ర ప్రభుత్వ పరిపాలక సంబంధిత వ్యవహారం. అందువల్ల అంశాలు సంతృప్తికరంగా ఉండాలి మరియు ఒకవేళ అవి లోప భూయిష్టమైనవని తేలితే అందుకు ఉద్దేశించబడే చర్య సమర్ధనీయమే.

52. ప్రస్తుత కేసులో సవాలుకు గురి కాబడ్డ ఉత్తర్వులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

"అయితే, కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 212 ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఏదైనా కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు ఆదేశించడానికి మరియు కంపెనీ వ్యవహారాలు దర్యాప్తు చేయడానికి ఒకటి లేదా అంత కంటే ఎక్కువ సమర్ధులైన వ్యక్తులను ఇన్ స్పెక్టర్లుగా నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది.

2. మరియు, అది అట్లా ఉండగా ఆర్ఓసి హైదరాబాద్ ఆర్ డీ (ఎస్ ఈ ఆర్) ద్వారా 24-02-2020 తేది దర్యాప్తు నివేదికను కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 208 కింద కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు మరియు అలాగే కార్వ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ (కెఎస్ బిఎల్), దాని గ్రూపు కంపెనీలు మరియు తదితర తొమ్మిది కంపెనీలు అనగా (i) కార్వీ కన్స లెంట్స్ లిమిటెడ్, (ii) విజార్డ్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్, (iii) జెనీత్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్, (iv) బూయంట్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్, (v) నోవా వెల్త్ మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేట్ లిమిటెడ్, (vi) విటాలింక్ వెల్త్ అడ్వైజారీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (vii) క్లాసిక్ హెల్త్ మేనేజ్ మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (viii) ఛాంపియన్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (ix) పెలికాన్ వెల్త్ అడ్వాయిజరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల వ్యవహారాల పైన దర్యాప్తు చేయాలని సిఫారసు చేసింది.

3. ఇప్పుడు, అందువల, కంపెనీల చట్టం 2013లోని సెక్షను 212(1) (డి) మరియు (సి) కింద అధికారాలను పురస్కరించుకుని పైన నిరేశించిన కంపెనీల కార్యకలాపాలు తీవ్రమైన మోసపూరిత చర్యలతో కూడుకుని ఉన్నందున ప్రజాప్రయోజనాల దృష్ట్యా, దర్యాప్తు చేయాల్సిన అవసరముందని కేంద్ర ప్రభుత్వం ఒక అభిప్రాయానికి వచ్చింది. దాంతో కార్వ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ (3 ఎన్ బి ఎల్), దాని గ్రూపు కంపెనీలు ఇంకా తొమ్మిది ఇతర కంపెనీలు అనగా (i) కార్వ కన్సలెంట్స్ లిమిటెడ్, (ii) విజార్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (iii) జెనిత్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (iv) బుయోంట్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (v) నోవా వెల్ మేనేజ్ మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (vi) విటాలింక్ వెల్ అడ్వైజరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (vii) క్లాసిక్ వెల్ మేనేజ్ మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (viii) ఛాంపియన్ ఇన్సూరెన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, (ix) పెలికాన్ వెల్ అడ్వాయిజరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల వ్యవహారాల పైన సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు అధికారులు డైరెక్టర్, ఎస్ఎఫ్ ఐఓ

పేర్కొనబడే విధంగా నిర్వహిస్తారు.

4. పైన పేర్కొన్న కంపెనీ వ్యవహారాలు దర్యాప్తు చేయడానికి ఎస్ ఎఫ్ఐఓ డైరెక్టర్ నియమించిన ఇన్స్ స్పెక్టర్లు, కంపెనీల చట్టం 2013 ప్రకారం వారికి లభించే సమస్త అధికారాలను వినియోగించాలి. ఇన్ స్పెక్టర్లు దర్యాప్తును పూర్తి చేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

5. కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం వారి తరపున జారీ చేయబడిన ఉత్తర్వులు.

53. పై ఉత్తర్వులు పరిశీలించినట్లయితే పిటిషనరు –కంపెనీ ఇంకా దాని గ్రూపు కంపెనీల వ్యవహారాలను దర్యాప్తు చేయాల్సిందిగా 5వ ప్రతివాది 24-02-2020న సిఫార్సు చేస్తూ దాఖలు చేసిన నివేదికను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడిన కంపెనీ వ్యవహారాలను, విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన అవసరముందని ఒక అభిప్రాయానికి వచ్చినటు వంటిపై సదరు కంపెనీల వ్యవహారాలను ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని ఆదేశించింది. అయితే, ఆవిధంగా దర్యాప్తు చేయాలని ఆదేశించే ముందు పర్యవేక్షణ కమిటీని వేయడం కూడా జారిగింది. ఆ కమిటీ 5వ ప్రతివాది సమర్పించిన నివేదిక ఇంకా ఇతర సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కంపెనీ వ్యవహారాల పైన ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తునకు సిఫారసు చేసింది.

54. కేంద్ర ప్రభుత్వం ఎస్ ఎఫ్ఐఓ ద్వారా కంపెనీ వ్యవహారాల పైన దర్యాప్తు చేయించాల్సిన అవశ్యకత ఉన్నట్టుగా అభిప్రాయానికి రావడానికి 5వ ప్రతివాది సమర్పించిన 25-02-2020 తేది పర్యవేక్షణ కమిటీ సిఫారసులు కూడా కారణం.

55. పైన పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా, పిటిషనరు- కంపెనీ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్ గాను, మరియు డిపాజిటరీ పార్టీసి పెంట్ గాను వ్యాపారం నిర్వహిస్తోంది.కౌంటర్ అఫిడవిట్ లో వెల్లడించిన వివరాల ప్రకారం 22-11-2019న సెక్యూరిటీస్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కి నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఫిర్యాదు చేసింది, ఎన్ ఎస్ఈ నిర్వహించిన సోదా మరియు న్యాయ సంబంధిత తనిఖీ నిర్ణయాలు

కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ కార్యకలాపాల పైన, పిటిషనరు కంపెనీ పైన ఎన్నో దుర్వినియోగాలన బయట పెట్టింది. క్లైంట్ సెక్యూరిటీల అనధికార తాకట్లు మరియు బ్యాంకుల ద్వారా సేకరించిన నిధుల బదిలీకి సంబంధిత పార్టీలకు, కంపెనీ స్టాకు లెండింగ్ స్కీము కొనసాగింపు మరియు ఫైళ్లు ఇంకా ఈ మెయిళ్లు మిస్టర్ సి.పార్ధసారధి మరియు ఇతర ఉద్యోగస్తులకు కూడా సిస్టంల నుంచి విరుద్ధ న్యాయ సంబంధ సాధనాల ద్వార తొలగింపు.పిటిషనరు – కంపెనీని బ్రోకింగ్ కార్యక్రమాల కోసం కొత్త క్లైంట్లను తీసుకోకుండా నిరోధిస్తూ సెబీ 22-11-2019న మధ్యకాలీన ఉత్తర్వులు జారీ చేసింది. మరియు డిపాజిటరీలు అనగా ఎన్ఎస్ డిఎల్ మరియు సిపిఎస్ ఎల్, పిటిషనరు –కంపెనీ ఆదేశాల పైన పవరాఫ్ అటార్నీని పురస్కరించుకుని, వ్యవరించ వద్దని, మరియు ఇంకా కంపెనీ సెక్యూరిటీల బదిలీలను కెఎస్ బి ఎల్ డిపి అక్కౌంట్ నిరోధించబడింది.ఇంకా ఆరోపిత మోస పూరిత వ్యవహారాల గురించి మదుపరుల ఫిర్యాదులు మరియు ప్రెస్ లోనూ ఇంకా దృశ్య మధ్యమంలోను నిరంతరంగా సమాచారం వెలువడింది.

56. ఈ తీర్పులో పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా, 5వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 206 కింద విచారణ ప్రారంభించి నోటీసులు. జారీ చేశారు. మరియు పిటిషనరు కూడా వివరణాత్మకమైన సమాధానం తేది 03-02-2020 దాఖలు చేసింది, మరియు దర్యాప్తు జరుగుతున్న ఆ సమయంలో 2వ ప్రతివాది చట్టంలోని సెక్షన్ 206(4) కింద పూర్తి స్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని 10-01-2020న 5వ ప్రతివాదిని ఆదేశించింది. పిటిషనరు 03-02-2020న సమర్పించిన సమాధానాన్ని యధోచితంగా పరిగణనలోకి తీసుకుని చట్టంలోని సెక్షన్ 206(1) కింద విచారణ ముగించాలని ఈ కోర్టు 14-02-2020 న ప్రతివాదులకు ఉత్తర్వులు జారీ చేసింది.తదనుసారం, 5వ ప్రతివాది, 03-02-2020 తేదీన పిటిషనరు ఇచ్చిన సమాచారం పరిగణనలోకి తీసుకుని, చట్టంలోని సెక్షన్ 206(4) ప్రకారం విచారణ ముగించి, 24-02-2020 తేదీన నివేదిక సమర్పించింది మరియు ఈ కోర్టు 1వ

వాదాంశం పరిశీలించినదై కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన దర్యాప్తు మరియు 5వ ప్రతివాది సమర్పించిన నివేదిక చట్టంలోని సెక్షన్ 206, సబ్ సెక్షన్ (4) కు అనుగుణంగా ఉంది.మరియు నివేదిక 2020 ఫిబ్రవరి, 27వ తేదీన జారీ చేసిన ఆక్షేపిత ఉత్తర్వులకు ప్రాతిపదికగా ఉంటూ, సంస్థ వ్యవహారములు ఎస్ఎఫ్ఐఓ దర్యాప్తునకు ఆదేశించింది.

57. . సవాలుకు గురి కాబడ్డ ఉత్తర్వులు వెలువరించాడానికి 2వ ప్రతివాది 24-02-2020 తేదీ నివేదికను విశ్వసించింనందున, ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తు చేయించాలన్న అభిప్రాయానికి 2వ ప్రతివాది రావడం సమర్థనియామేనా అన్నది నిర్ణయంచడానికి సదరు నివేదికను పరిశీలించాల్సిన అవసరం ఉంది. కౌంటర్ అఫిడవిట్ తోపాటు దాఖలు చేసిన ప్రధాన పత్రాలతో పాటుగా ఆ రిపోర్టును దాఖలు చేశారు మరియు సంబంధిత తుది నిర్ణయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**(14) ముగింపు :**

(14.1) 2018-19 ఆర్థిక సంవత్సారానికి కంపెనీ తన తాజా ఆర్థిక ప్రకటనలు కేవలం 23-12-2019న మరియు వార్షిక రిటర్న్లు 31-12-2019న దాఖలు చేసింది.మీడియా నివేదికలు, డైరెక్టరేట్ నుండి వచ్చిన ఆదేశాల ఆధారంగా, కంపెనీకి మంత్రిత్వశాఖ లేఖలు జారీ చేయబడిన వాటిలో తాజా అయినది సెక్షన్ 206 (1) కింద 14-01-2020న ఏడు రోజుల్లోగా తమ అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ఆదేశిస్తూ జారీ చేయబడినది.కంపెనీ 2020 ఫిబ్రవరి, 3వ తేదీన రాసిన లేఖలో తన స్పందనను అందించింది, దీనిని అనుబంధం-IV గా జోడించిన పట్టిక వివరణ వివరంగా పరిశీలించారు.

(14.2) ఆరోపణల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, వివిధ ఆర్ ఓసిల అధికార పరిధిల్లో చేరీ ఉన్న కంపెనీల గ్రూపులు, కంపెనీ తమ క్లైంట్ల వాటాలు తాకట్టు పెట్టి తమ రుణాల నిధులను పెంచిందని మరియు క్లయింట్ల వద్ద నుంచి తీసుకున్న పవరాఫ్ అటార్నీ ద్వారా ఉపయోగించి కంపెనీల గ్రూపులకు నిధులను మళ్లించిందన్న ప్రాథమిక నిర్ణయాలు, క్లైంట్ ఆదేశాల ప్రకారమే వాటిని ఉపయోగించే విధంగా, క్లైంట్ లకు సమ్మతి లేకుండా నేరపూర్వక ఉద్దేశంతో, ఈ కార్యాలయంలో అధీనంలో ఉన్న పత్రాల్లోని వ్యత్యాస్సలు సెబీ ఉత్తర్వుల్లోవెల్లడైన బ్యాంక్ క్లెయిమ్లతో, నిరంతర ఆడిట్ ద్వారా స్వతంత్ర బ్యాలెన్స్ షీట్ పై సంతకం చేయటం మరియు ఎజి ఎంకి ముందు అనగా 30-09-2019న నియమింపబడిన ఇతర ఆడిటర్ ఏకీకృత బ్యాలెన్స్ షీట్, మదుపర్ల మనోవేదనల గురించి మీడియా నివేదికలు మరియు మదుపరుల నిధులను సంరక్షించడానికి, మంత్రిత్వశాఖ ఈ కంపెనీ, కార్వీ గ్రూపు ఆఫ్ కంపెనీ మరియు కార్వీ కాకు డోమెన్ పేరు మరియు యుజిసీ రికార్డులలో ఉమ్మడి చిరునామా కలిగి ఉండటం, 22-11-

2019 తేదీ సెబీ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా, ప్రజా ప్రయోజనాలను మరింత మెరుగ్గా పరిరక్షించడం కోసం త్వరిత మరియు సమర్థవంతమైన పద్ధతిలో తగిన అధికారి ద్వారా దర్యాప్తు జరిపించాల్సిందిగా ఈ కార్యలయం సూచిస్తోంది.

58. 5వ ప్రతివాది నమోదు చేసిన పైన పేర్కొన్న అభిప్రాయాలు పునరుద్ఘాటించాల్సిన అవసరం లేదు, మరియు అవి స్వీయ వివరణాత్మకమైనవి, మరియు పిటిషనరు మరియు తదితర గ్రూపు కంపెనీలపై వచ్చిన ఆరోపణలు ఏమిటంటే, ఆ కంపెనీలు పైన వివరించిన విధంగా మోసపూరిత చర్యలతో బ్యాంకుల నుండి రుణాలు పొందాయి. ఇది ప్రజాధనం అందువల్ల, ఈ కేసులో తగినంత ప్రజాప్రయోజనం ఇమిడి ఉంది.ఈ వాస్తవ అభిప్రాయాల దృష్ట్యా, 5వ ప్రతివాది తన 24-02-2020 తేదీ నివేదికలో తదుపరి దర్యాప్తునకు సిఫార్సు చేశారు.

59. కౌంటర్ అఫిడవిట్ తోపాటు, ప్రతివాదులు 25-02-2020న జరిగిన పర్యవేక్షణ కమిటీ సమావేశ నిర్ణయ వివరాలను దాఖలు చేశారు. పిటిషన్ దారుపై వచ్చిన ఆరోపణలు, డబ్ల్యు.పి.నెంబరు.3143/2020లో 14-02-2020 తేదీ కోర్టు ఆదేశాలు, మరియు 24-02-2020న ఆరోఓసి ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకుని కమిటీ పిటిషనరు –కంపెనీ వ్యవహారాల దర్యాప్తుకు సిఫారసు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి తన నిర్ణయం తెలియజేసినట్టుగా సమావేశ నిర్ణయ వివరాలు వెల్లడించాయి. పర్యవేక్షణ కమిటీ నిర్ణయాన్ని తక్షణ సంప్రదింపు 9రెడీ రిఫరెన్స్) కోసం కింద ఉదహరించారు:

“8. పర్యవేక్షణ కమిటీ నిర్ణయం:

8.1 ఆర్ డి (ఎస్.ఈ ఆర్) సమర్పించిన ప్రతిపాదన మరియు దర్యాప్తు నివేదికను దృష్టిలో ఉంచుకుని, పర్యవేక్షణ కమిటీ (ఓసీ) అభిప్రాయాలు:

a) )కె ఎస్ బి ఎల్ డిపాజిటరీ పార్టీసి పెంట్ గా తన స్థానాన్ని ప్రాధమికంగా దుర్వినియోగం చేయడంతో అవి స్తంభించడంతో రిటైల్ ఇన్వేస్టర్లతో సహ మదుపర్ల (80 వేలకు పైనే) స్పందన.

b) తప్పుడు సమాచారంతో బ్యాంకులు, బిఎఫ్ఐల నుండి కెఎస్ బిఎల్

ప్రాధమికంగా రుణాలు పొందింది.

c) సంబంధిత పార్టీల ద్వారా పౌర నిధులను మళ్లించే అవకాశం.

d) స్పెషలైజ్డ్ / టెక్నికల్ /కాంప్లెక్స్ స్వభావంతో కూడిన ఆరోపిత దగా.

8.2 ఈ అంశాలాన్నింటిని పరిగణనలోకి తీసుకుని కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 212(1) (డి) మరియు (సి) కింద ఎస్ ఎఫ్ ఐవో ద్వారా ప్రజా ప్రయోనం కోరి పైన 44వ పేరాలో పేర్కొన్న కెఎస్ బి ఎల్ మరియు దాని తొమ్మిది కంపెనీల వ్యవహారాలు దర్యాప్తు చేయాలని పర్యవేక్షణ కమిటీ ఏకగ్రీవంగా సిఫారసు చేసింది.

5వ ప్రతివాది సమర్పించిన 24-02-2020 తేదీ నివేదిక మరియు 25-02-2020న పర్యవేక్షణ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని కూడా పరిశీలించిన తర్వాత కంపెనీ వ్యవహారాల పైన, విస్తృత ప్రయోజనాల దృష్ట్యా, ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తు జరిపించాల్సిన ఆవశ్యకత ఉందన్న అభిప్రాయానికి వచ్చి 2వ *ప్రతివాది తీసుకున్న* చర్యను సమర్ధించడానికి తగిన ప్రాధమిక ఆధారాలున్నాయని ఈ కోర్టు ఓ నిశ్చిత అభిప్రాయానికి వచ్చింది.

60. పిటిషనరు తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది పరిగణనలోకి తీసుకున్న తీర్పులలోని మరింత మెరుగ్గా మెదక్ డయాసిస్ ఆఫ్ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (పైన వివరించిన1) కేసులో వెల్లడించిన వాస్తవాల ప్రకారం అందులో సవాలుకు గురికాబడ్డ ఉత్తర్వులు ఎస్ఎఫ్ఐవో ద్వారా దర్యాప్తు జరిపించాల్సిన అవశ్యకతకు సంబంధించి అభిప్రాయానికి వచ్చినట్లుగా వెల్లడించ లేదు.అందువల్ల, వివేకవంతుడైన సింగిల్ జడ్జి దర్మాసనం చట్టంలోని సెక్షన్ 212 అధికార పరిధిని పురస్కారిచుకొని తాజా ఉత్తర్వులు జారీ చేయడం క్సోయమ్ విషయాన్ని వెనక్కి తిప్పి పంపారు.

61. అదే విధంగా పరమేశ్వర్ దాస్ అగర్వాల్ కేసులో (పైన వివరించిన2) వివేకవంతులైన జడ్జిలు చట్టంలోని సెక్షన్ 212లో పేర్కొన్న శాసనం గురించి వివరించిన తర్వాత 2013 చట్టంలోని

సెక్షన్ 212 (1)ను ఆశ్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అధికారం ఉపయోగించాడనికి పరిగణించదగిన విషయం తగినంతగా లేదని కనుగొన్నారు. ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) తీర్పులోని వాస్తవాలు ప్రస్తుత కేసు వాస్తవాలకు భిన్నమైనది, అందువల్ల అందులో పేర్కొన్న శాసనం మినహా దానిని వర్తించడానికి లేదు.

62. పైన పేర్కొన్న కారణాల వల్ల, 2వ వాదాంశానికి సమాధానం సానుకూలంగా ఇవ్వబడింది.

63. పిటిషనరు తరపున మరో వాదన ప్రకారం సెబీ విచారణలో ఉన్న (సబ్ జుడిస్) ఈ అంశంపై తీర్పు *వెలువడే వరకు* అగాల్సి ఉంటుంది.

64. కౌంటర్ అఫిడవిట్లోకార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో విచారణ, తనిఖీ లేదా దర్యాప్తులో వ్యవహరించే అధికారులు మొత్తం మీద విభిన్నంగా ఉన్నారని మరియు దర్యాప్తు లక్ష్యం మరియు విధానంతో పాటు మరొక రెగ్యులేటర్ ఆయన సెబీ అనుసరించే విధానం భిన్నంగా ఉందని, అందువల్ల పిటిషనరు వాదన పూర్తిగా తప్పు మరియు అబద్ధం అని ప్రతివాదుల కేసు.

65. చట్టంలోని సెక్షన్ 212, సబ్ సెక్షన్ (2) ప్రకారం, ఈ చట్టం కింద దర్యాప్తు కోసం కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఎఫ్ఐవోకు ఏదైనా కేసును అప్పగించినట్లయితే కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మారేతర దర్యాప్తు సంస్థ కూడా ఆ బాధ్యతను నిర్వర్తించదు ఈ చట్టం కింద ఎటువంటి నేరానికి సంబంధించినదైన కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం అటువంటి కేసులో దర్యాప్తు కొనసాగించాలి మరియు అటువంటి దర్యాప్తు ఇప్పటికే ప్రారంభించినట్లయితే, దాన్ని ఇంకా కొనసాగించకూడదు మరియు సంబంధిత ఏజెన్సీ ఈచట్టం కింద అలాంటి నేరాలకు సంబంధించిన పత్రాలు ఇంకా రికార్డులను ఎస్ ఎఫ్ ఐవోకు బదిలీ చేయాలి.సెక్షన్ 212, సబ్ సెక్షన్ (2)లోని వాస్తవాల దృష్ట్యా ఈ విషయంలో పిటిషనరు

వాదన తిరస్కరిచబడింది.

66. ఈ కేసు నుండి విడివడుటకు ముందు, చట్టంలోని సెక్షన్ 212 (1) (ఎ) మరియు (సి) కింద కంపెనీ వ్యవహారాలు దర్యాప్తునకు ఆదేశించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఈ కోర్టు కేంద్రప్రభుత్వం యొక్క నిర్ణయంపై అప్పీలు విచారించడం లేదని గమనించాలి. పై పేరాలలో సదరు ప్రక్రియను ఈకోర్టు పరిశీలించిన తర్వాత, చట్టంలోని సెక్షన్ 206 (4) ప్రకారం నిర్ధేశించిన విధానాన్ని ఆర్ ఓసీ అనుసరించిందని, నివేదికను సమర్పించిందని, మరియు సదరు నివేదిక, ఈ కోర్టు ఉత్తర్వులు మరియు రికార్డులో లభ్యమైన ఇతర వివరాలను పర్యవేక్షక కమిటీ పరిశీలించిందని, దాని కార్య వివరణల (మినిట్స్) ద్వారా, దర్యాప్తునకు సిఫారసు చేయబడిందని పేర్కొంది.చివరకు, 2వ ప్రతివాది, 24-02-2020 తేదీ నివేదికను పరిశీలించి చట్టంలోని సెక్షన్ 21291) (ఎ) మరియు (సి) కింద తన అధికార పరిధినుపయోగించి, ఎస్ఎఫ్ ఐవో ద్వారా కంపెనీ వ్యవహారాలు దర్యాప్తునకు ఆదేశించాల్సిన అవసరానికి సంబంధించి విస్తృత ప్రజా ప్రయోజనాలు ఉన్నందున ఒక అభిప్రాయానికి వచ్చి దర్యాప్తునకు ఆదేశించడం జరిగింది.ఈ పరిస్థితులలో, సవాలుకు గురైన ఉత్తర్వును ఆక్షేపించడానికి లేదు.

67. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, సవాలు చేయబడిన ఉత్తర్వులలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం అధికారం వినియోగించి న్యాయ సమీక్ష చేసి కలగజేసుకునేందుకు ఎలాంటి కారణాలు కనిపించలేదు, అందువల్ల డబ్ల్యు.పి. నంబరు.5024/2020 కొట్టివేయడానికి అర్హమైనది.

68. ప్రస్తుత రిట్ పిటిషన్లు చట్టంలోని సెక్షన్ 212 కింద ఎస్ఎఫ్ఐవో ద్వారా కంపెనీ వ్యవహారాల దర్యాప్తునకు ఆదేశించేటంతటి మేరకే 2వ ప్రతివాది అధికార పరిధి పరిమితం చేయబడిందని సృష్టికరించబడమైనది మరియు ఈ కోర్టు కేసు యోగ్యతల పైన మరియు వాస్తవంగా లేక ఇతర విధంగా

ఆరోపణల దర్యాప్తు ఫలితం అధీనంలో ఉంటుంది. మరియు చట్ట ప్రకారం తదుపరి ప్రొసీడింగుల పైన ఎటువంటి అభిప్రాయము ఈ కోర్టు వ్యక్త పరచడం లేదు. అందువల్ల, దర్యాప్తు మరియు ఆ తర్వాతి ప్రొసీడింగులు కచ్చితంగా చట్ట ప్రకారం ఉండాలి మరియు ప్రస్తుత ఉత్తర్వులో నిర్దేశించిన ఎలాంటి అభిప్రాయాల ప్రభావానికి లోను కారాదని స్పష్ట పరచడమైనది.

69. పైన పేర్కొన్న కారణలన్నింటి దృష్ట్యా సవాలుకు గురైన 27-02-2020 తేదీ ఉత్తర్వులు ఖాయపరచడమైనది మరియు డబ్ల్యు.పి.నెంబరు.5024/2020 కొట్టి వేయడమైనది, మరియు, తదనుసారం, సవాలుకు గురైన ఉత్తర్వులకు అనుగుణంగా జారీ అయిన నోటీసులకు సవాలు చేస్తూ దాఖలైన పిటిషనరు డబ్ల్యు.పి. నంబరు.8997/2020 కూడా కొట్టివేయడమైనది.

70. వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది. ఖర్చుల ఉత్తర్వులు లేవు.

**------న్యాయమూర్తి ఎ.రాజశేఖర్ రెడ్డి**

తేదీః 26-08-2020